# వరి పంటపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని రైతులు వరి పంటపై ఆధారపడకుండా కందులు, పెసలు, మినుములు, జొన్నలు, సజ్జలు, మొక్కజొన్న, నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు. విత్తనాల కొరత తలెత్తకుండా ఈ ఖరీఫ్ సీజన్‌కు 87.49 లక్షల క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచామని, కందులు, జొన్నలు, మొక్కజొన్న, సజ్జలు వంటి ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను జిల్లాల్లో ముందుగానే నిల్వ చేసినట్లు తెలిపారు. ఆదివారం ఖరీప్?సీజన్?పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ఏప్రిల్ నెలలోనే వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వాతావరణ శాఖ నిపుణులతో సమీక్ష నిర్వహించి ముందస్తు కార్యాచరణ

- మిగతా 5లో...

పెన్ పవర్
తెలంగాణ రౌండప్

## ఇదేమి చోద్యం సారూ..!

# రెండు అనుమతులు..! ఒకటే నిర్మాణం..!


- నిబంధనలు పాటించరు..! నిర్మాణాలు పర్యవేక్షించరు..!
- టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ దేనికి..? అధికారుల అక్రమార్జన కోసమా..?
- నిర్వీర్యమవుతున్న 'టిజి-బిపాస్' చట్టం..! నిబంధనలకు తిలోదకాలు..!

- దుండిగల్ సర్కిల్‌లోనూ అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్ళేది నియంత్రణకు కాదట..?
- పట్టణ ప్రణాళికలో కొత్త సంస్కృతికి తెరలేపుతున్న అధికార యంత్రాంగం..
- చట్టాలు రూపొందించడం వరకేనా..! అమలుకు నోచుకోని టిజి-బిపాస్ చట్టం..

- ఒంటెద్దు పోకడలతో టిపిఎస్ విధుల నిర్వహణపై సర్వత్రా విమర్శల వెల్లువ..?
- దుండిగల్ సర్కిల్‌లో బాధ్యతలు చేపట్టి 4 నెలలు గడిచినా ఆ సారు రూటే సపరేటు..?
- అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న 'టిపిఎస్'..!
- ఉన్న బాధ్యతలకే దిక్కు మొక్కు లేదంటే..! అదనంగా 'నిజాంపేట్' సర్కిల్‌లో ఇంచార్జ్..
- గతంలో గాజులరామారంలోనూ అక్రమ నిర్మాణాలే లక్ష్యంగా విధులు..

- చోటా-నాయకుని సిఫార్సులకు.. బడా ప్రాధాన్యత ఇస్తున్న టౌన్‌ప్లానింగ్..!
- దీనికి తోడు ఆయన స్నేహితుడి అక్రమ కట్టడాల దందా తోడైతే..?
- 'మొన్న' బహుదూర్‌పల్లిలో, 1500 గజాల అక్రమ షెడ్డుకు..!రూ.లక్షల్లో వసూల్..?
- నేడు గండిమైసమ్మలో రెండు పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌కు ఎంతో మరి..?
- ఓ అధికారపార్టీ నాయకున్ని చూపుతూ.. అక్రమ కట్టడాల దందాలో స్నేహితుడు..!

-4లో




నిరంజన్ కాలనీలో 2 పర్మిషన్‌ల ఒకటే అక్రమ నిర్మాణం..

## మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం

- 50 శాతం నిధులివ్వడానికి కేంద్రం సిద్ధం
- ఈ అంశంపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు విడ్డూరం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

- మిగతా 5లో...

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఈనెల 17న సీఎం రేవంత్ రెడ్డి నల్లగొండకు రాక..

### ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న బహిరంగ సభ స్థలాన్ని ,హ్యాం రోడ్ల పైలాన్, హెలిప్యాడ్ స్థలాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. 17వ తేదీ మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, కనగల్ మండలం రానున్నారని, రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరగని రీతిలో ఒకే రోజున ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని రహదారులను డబుల్ రోడ్లుగా మార్చే మొదటి ప్యాకేజీ కనగల్ మండలం, ధర్వేశిపురం నుంచి డిండి వరకు నిర్మించే రహదారితో రాష్ట్రంలోని అన్ని హ్యాం రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులతో పాటు, మరో 7వేల కోట్ల రూపాయలతో గ్రామాల నుండి మండలాలకు, మండలాల నుంచి జిల్లా కేంద్రం వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో డబుల్ రోడ్డు నిర్మించనున్నామని తెలిపారు. వీటికి వచ్చేవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. రెండు సంవత్సరాలలో హ్యాం రోడ్లన్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రోడ్లు ఉంటేనే పరిశ్రమలు, సంక్షేమ ఉంటాయని, అందువల్ల గడచిన సంవత్సరం కాలంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి రిజర్వాంట్ ద్వారా అప్పుగా నిధులు తీసుకుని రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్బీసీ సొరంగం కూడా హ్యాం రోడ్లు పూర్తయ్యే లోగా అంటే 2028 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. దీని ద్వారా జిల్లాలో రెండు పంటలకు సాగునీరు

-5 లో

# నిరుద్యోగ యువత ఆశలు నిజం చేస్తాం..

### 'వార్షిక-2025' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్ పెన్ పవర్:** నిరుద్యోగ యువత ఆశలకు అనుగుణంగానే ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం వరుస నోటిఫికేషన్లు జారీ చేయబోతోందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ స్టడీ సర్కిల్ ప్రచురించిన పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకం 'వార్షిక 2025'ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకానికి సంపాదకత్వం వహించిన బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ యువతను విజేతలుగా నిలిపేందుకు, 'మేధో తెలంగాణ' సాధన దిశగా ప్రభుత్వం ఉచిత శిక్షణతో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందుబాటులోకి తెస్తోందన్నారు. పోటీ పరీక్షల్లో 20 నుంచి 25 శాతం ప్రశ్నలు కరెంట్ అఫైర్స్ నుంచే వస్తున్నందున, అభ్యర్థుల సౌకర్యార్థం జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలతో కూడిన 'వార్షిక 2025' పుస్తకాన్ని బీసీ స్టడీ సర్కిల్ రూపొందించిందని చెప్పారు. ఈ పుస్తకంలో కరెంట్ అఫైర్స్‌తో పాటు ఎండోమెంట్స్ ఉద్యోగాల కోసం ప్రత్యేకంగా 'భారతీయ వైదిక హైందవ విజ్ఞానం' అంశాన్ని, అలాగే జనరల్ నాలెడ్జ్, రాజ్యాంగం, చరిత్ర, భౌగోళిక శాస్త్రం, తెలంగాణ ఉద్యమం వంటి ముఖ్యమైన సమాచారాన్ని పొందుపరిచినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, పోలీస్, రైల్వే, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ప్రభుత్వం ఉచితంగా అన్ని సౌకర్యాలతో శిక్షణ ఇస్తోందని, యువత దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

- ఒంటెద్దు పోకడలతో టిపిఎస్ విధుల నిర్వహణపై సర్వత్రా విమర్శల వెల్లువ..?
- దుండిగల్ సర్కిల్‌లో బాధ్యతలు చేపట్టి 4 నెలలు గడిచినా ఆ సారు రూటే సపరేటు..?
- అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న 'టిపిఎస్'..!
- ఉన్న బాధ్యతలకే దిక్కుమొక్కు లేదంటే..! అదనంగా 'నిజాంపేట్' సర్కిల్‌లో ఇంచార్జ్..
- గతంలో గాజులరామారంలోనూ అక్రమ నిర్మాణాలే లక్ష్యంగా విధులు..




# ఇదేమి చోద్యం సారూ..!

# రెండు అనుమతులు..! ఒకటే నిర్మాణం..!

- నిబంధనలు పాటించరు..! నిర్మాణాలు పర్యవేక్షించరు..!
- టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ దేనికి..? అధికారుల అక్రమార్జన కోసమా..?
- నిర్వీర్యమవుతున్న 'టిజి-బిపాస్' చట్టం..! నిబంధనలకు తిలోదకాలు..!




- చోటా-నాయకుని సిఫార్సులకు.. బడా ప్రాధాన్యత ఇస్తున్న టౌన్‌ప్లానింగ్..!
- దీనికి తోడు ఆయన స్నేహితుడి అక్రమ కట్టడాల దందా తోడైతే..?
- 'మొన్న' బహుదూర్‌పల్లిలో, 1500 గజాల అక్రమ షెడ్డుకు..!రూ.లక్షల్లో వసూల్..?
- నేడు గండిమైసమ్మలో రెండు పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌కు ఎంతో మరి..?
- ఓ అధికారపార్టీ నాయకున్ని చూపుతూ.. అక్రమ కట్టడాల దందాలో స్నేహితుడు..!

- దుండిగల్ సర్కిల్‌లోనూ అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్ళేది నియంత్రణకు కాదట..?
- పట్టణ ప్రణాళికలో కొత్త సంస్కృతికి తెరలేపుతున్న అధికార యంత్రాంగం..
- చట్టాలు రూపొందించడం వరకేనా..! అమలుకు నోచుకోని టిజి-బిపాస్ చట్టం..

దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలో కొత్తరకం అక్రమ నిర్మాణాల దందా మొదలైంది..? ఓ చోటా నాయకున్ని, తన ఫ్రెండ్‌గా అడ్డు పెట్టుకుని అక్రమ నిర్మాణాలతో చేస్తున్న దందా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది.. అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోకుండా, తానే మేనేజ్ చేస్తానని ఓ వ్యక్తి నిర్మాణ దారులతో ఒప్పందం కుదుర్చుకుని అందరికీ సెటిల్మెంట్‌లు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. అధికారపార్టీలో ఉన్న ఓ 'చోటా'నాయకుని దోస్తానాతో, సిఫార్సులు చేయించుకుని ప్రశ్నించే వారికి డబ్బులు పంచుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి..! సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా, ఆ నాయకుని సిఫార్సులకు ప్రాధాన్యత ఇస్తూ..! చర్యలకు దూరంగా ఉండటంపై నిజమేనేమో అనే అనుమానాలను రేకెత్తిస్తుంది.. బహుదూర్‌పల్లిలోని సుమారు 1500 గజాల భారీ అక్రమ షెడ్డుకు, చోటా నాయకుని సిఫార్సులు చేయించిన, సదరు వ్యక్తి, దాదాపు రూ. ఆరేడు లక్షలు దండుకుని, అందరిని మేనేజ్ చేశాడని సమాచారం.. ఈ దందాకు 'రుచి' మరిగిన సంబంధిత వ్యక్తి.. ఇప్పుడు గండిమైసమ్మ సమీపంలోని "నిరంజన్" కాలనీలోనూ, రెండు అనుమతులు- ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మాణం చేపడుతున్న దానికి అదేతీరు సెటిల్మెంట్‌లు చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి.. సంబంధిత అక్రమ నిర్మాణంలో యధావిధిగా పనులు సాగుతున్నా, అధికారుల చర్యలు కూడా లేకపోవడం స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, జూన్ 14:

సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారుల అసమర్థత విధుల నిర్వహణ, అక్రమార్కులకు వరంగా మారింది.. అక్రమ నిర్మాణాలకు చోటా నాయకుల సిఫార్సుల బెడద, రోజురోజుకు గజ్జి-తామరలా విస్తరిస్తుంటే..! ఈ గల్లీ నాయకుల అనుచరులు-స్నేహితుల పేరిట, అక్రమ కట్టడాలతో దందా కొనసాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. అందుకు ఉదాహరణగా బహుదూర్‌పల్లిలో సుమారు 1500 గజాల్లో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం.. గండిమైసమ్మలోని "నిరంజన్" కాలనీలో రెండు పర్మిషన్‌లు తీసుకుని ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మిస్తున్న భారీ అక్రమ నిర్మాణాలకు, 'చోటా'నాయకుని స్నేహితుడు, సెటిల్మెంట్‌ల వ్యవహారం చూస్తున్నట్టు వినికిడి.. మరోవైపు ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా కీలకంగా సహకరిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.. ఈ రెండు ఘనకార్యాల వెనుక ఒక్కో నిర్మాణానికి ఒక్కో సిఫార్సులు ఉన్నట్టు తెలుస్తోంది.. అధికారపార్టీ ముసుగులో కొందరు ఈ అక్రమ నిర్మాణాలకు సిఫార్సులు చేస్తుండగా..? వాళ్ళ అనుచరులు-దోస్తులు అక్రమ నిర్మాణ దారులతో రూ.లక్షల్లో బేరం కుదుర్చుకుని ప్రశ్నించిన, కొందరికి సెటిల్మెంట్‌ల వ్యవహారం చక్కబెడుతున్నారట..? ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ "తిలాపాపం తలాపిడికెడు" అన్న చందంగా పంచుకు తింటున్నవారిని, అధికారులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వస్తుండగా..! అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.. తినమరిగిన కోడి ఇంటిపైకెక్కి కూత పెట్టినట్టు, మొన్న బహుదూర్‌పల్లి అక్రమ షెడ్డుకు మంచి గిట్టుబాటు అయినట్టుంది.. ప్రస్తుతం గండిమైసమ్మ సమీపంలోని నిరంజన్ కాలనీలో రెండు రెసిడెన్షియల్ అనుమతులతో, ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌కు కూడా సంబంధిత వ్యక్తే, సెటిల్మెంట్‌లు ముమ్మరం చేస్తున్నాడట..

## 'నిరంజన్' కాలనీలో..! నిబంధనలకు తిలోదకాలు..!

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు..! జీహెచ్ఎంసి కమిషనర్ జారీచేసిన "సర్క్యులర్"ను కాలరాస్తున్నారు.. టిజి-బిపాస్ చట్టాలు కఠినమైనవే అయినప్పటికీ..! దుండిగల్ సర్కిల్ సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారుల ముందు చట్టాలు కూడా, దిగతుడుపేనని నిరూపిస్తున్నారని, సర్వత్రా విమర్శలు తలెత్తుతున్నాయి.. 200 ఫీట్ల నర్సాపూర్ ప్రధాన రహదారిపై, రెండు రెసిడెన్షియల్ అనుమతులు మంజూరు చేయడం ఒక వంతైతే..! ఆ రెండు పర్మిషన్‌లు కలిపి ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మాణం చేస్తుంటే, టౌన్‌ప్లానింగ్ అధికారులు చోద్యం చూడటం గమనార్హం.. నిత్యం అక్రమ నిర్మాణాల పర్యవేక్షణ కోసం, ఫీల్డ్‌లోనే ఉంటున్న టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్, సిబ్బంది.. సంబంధిత అక్రమ నిర్మాణాలపై చర్యలకు దృష్టి సారించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. సర్కిల్‌లో భాధ్యతలు చేపట్టి, దాదాపు 4 నెలలు గడిచినా అక్రమ కట్టడాలపై చర్యలకు తావులేదంటేనే తెలుస్తుంది.. సారుకు ప్రభుత్వ పెద్దల వద్ద మాంచి పలుకుబడి కూడా ఉందని సమాచారం..

- ప్రగతి నగర్‌లో పార్క్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని స్థానికుల డిమాండ్..
- ఆక్రమణలు తొలగించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న ఆకుల సతీష్..
- అసంపూర్తి స్విమ్మింగ్ పూల్ పనులు వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి..
- పార్కులో చెత్త, నిర్మాణ సామగ్రి తొలగించాలని కోరిన స్థానికులు..



# పార్కులో శ్రమదానం... వాకింగ్ ట్రాక్ శుభ్రం

## అభివృద్ధికి నోచుకోని స్వామి వివేకానంద పార్క్.. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..



ప్రగతి నగర్ వివేకానంద పార్కులో ఆకుల సతీష్ శ్రమదానం..

### శ్రమదానంతో వాకింగ్ ట్రాక్ శుభ్రం..

అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా పార్కులో గతంలో రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను శ్రమదానంతో శుభ్రం చేసినట్లు తెలిపారు. మూడు ఎకరాల విస్తీర్ణంలో సహజసిద్ధమైన కొండలు, పెద్ద వృక్షాలు ఉన్న ఈ పార్క్ ప్రగతి నగర్ ప్రజలకు విలువైన పర్యావరణ సంపదగా నిలుస్తుందని పేర్కొన్నారు..గ్రామపంచాయతీ హయాంలో కోటి రూపాయలకు పైగా ఖర్చుచేసి స్విమ్మింగ్ పూల్ పనులను దాదాపు పూర్తి చేసినప్పటికీ, మున్సిపల్ అధికారులు మిగిలిన పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.. పార్కు ప్రాంగణంలో చెత్తాచెదారం, భవన నిర్మాణ సామగ్రి పేరుకుపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు..పార్కు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, స్విమ్మింగ్ పూల్‌ను పూర్తి చేయాడ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే స్థానిక ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, పి.వి. శ్రీనివాస్, ఎల్లస్వామి, మురళీకృష్ణ, కృష్ణ, కిషోర్, వెంకటరావు, రాజిరెడ్డి, రమణ, రాము తదితరులు పాల్గొన్నారు..



వాకింగ్ ట్రాక్ శుభ్రం చేసిన తర్వాత ఇలా..

**దుండిగల్, పెన్ పవర్, జూన్ 14:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో ఉన్న స్వామి వివేకానంద పార్క్‌ను తక్షణమే అభివృద్ధి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. పార్కులోని ఆక్రమణలను తొలగించి, అసంపూర్తిగా ఉన్న స్విమ్మింగ్ పూల్ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిరసన చేపట్టారు.. ప్రగతి స్కూల్ సమీపంలోని సర్వే నంబర్లు 178, 179లో దాదాపు మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కుకు కాంపౌండ్ వాల్ నిర్మించి సంవత్సరాలు గడిచినా, అభివృద్ధి పనులకు ఇప్పటివరకు నిధులు కేటాయించక పోవడం విచారకరమని ఆయన అన్నారు. పార్కులో ఉన్న రెండు అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ పనులు 90 శాతం పూర్తయిందని, మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పలుమార్లు అధికారులను కోరినా, స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు..

# వరి పంటపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

-3 పేజి తరువాయి

ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా నమోదైనా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికలను రూపొందించినట్లు పేర్కొన్నారు.

**బుకింగ్ యాప్‌లో మెరుగుదల**

రబీ సీజన్‌లో రైతుల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో పలు మెరుగుదలలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా వారీగా డీలర్ల స్టాక్ నిర్వహణ, మండల మ్యాపింగ్ సదుపాయాలతో పాటు మీ సేవ కేంద్రాల ద్వారా కూడా ఎరువుల బుకింగ్ సౌకర్యాన్ని కల్పించినట్లు చెప్పారు. యాప్ వినియోగంతో ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీ తగ్గడంతో పాటు పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలల్లో ఎల్‌నినో ప్రభావం కనిపించే అవకాశం ఉన్నందున వ్యవసాయశాఖ ముందస్తుగా పంటల ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. వర్షపాతంలో అనిశ్చిత పరిస్థితులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతులకు సాంకేతిక సూచనలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు. రైతులు స్థానిక వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వ్యవసాయశాఖ సూచనలను పాటించాలని కోరారు.

**తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం**

రైతులకు ఖచ్చితమైన, సమయానుకూలమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు వ్యవసాయ శాఖ "తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మండలాల వారీగా వర్షపాతం, ఉష్ణోగ్రతలు, గాలి వేగం తదితర వాతావరణ వివరాలు రైతులకు నేరుగా వాట్సాప్ సందేశాల ద్వారా చేరుతున్నాయని చెప్పారు. రైతులు విత్తనాలు వేయడం, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణ వంటి అంశాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. వాతావరణ సలహా కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, ఇప్పటివరకు 18 జిల్లాల్లో 28 లక్షల మందికి పైగా రైతులకు వాతావరణ సమాచార సందేశాలు పంపించినట్లు చెప్పారు. 71 శాతం డెలివరీ రేటుతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పంట నష్టాలను తగ్గించడం లక్ష్యంగా ఇటువంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు వివరించారు.

# మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని 50 శాతం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా భాజపా ఎంపీలు రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి అనడం విడ్డూరంగా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో రాహుల్, సోనియా, ప్రియాంకాగాంధీలు ఇచ్చిన హామీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు ఓట్లు వేశారని, రెండున్నరేళ్లు గడిచినా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆదివారం హైదరాబాద్ అంబర్‌పేటలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ భాజపా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం 55 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని, అందుకు నిధులు అందిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరవాసులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు.భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ.13 లక్షల కోట్లకు పైగా సహాయం, ప్రాజెక్టులను అందించిందన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందనే అంశంపై రేవంత్‌రెడ్డిని బహిరంగ చర్చకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఇతరుల రాజీనామాలు కోరే రేవంత్‌రెడ్డి ఒక రోజు వర్షానికే నగరంలో ప్రాణనష్టం సంభవించిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. మున్సిపల్ మంత్రిగా వైఫల్యం చెందిన ఆయనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం, భారాస, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని వారిది ఒక్కటే ఎజెండా అని ఆరోపించారు. ఎంపీ డా.కె.లక్ష్మణ్, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు, భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రమేశ్‌యాదవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న సీఎం రేవంత్ రెడ్డి నల్లగొండకు రాక..

అందుతుందన్నారు.

ఇది తన కలల ప్రాజెక్టు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వీటితోపాటు, ఏఆర్పి కాలువల లైనింగ్ కు 450 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, ఈ శంకుస్థాపన కార్యక్రమం కూడా అదే రోజు ఉంటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించే హ్యాం రోడ్లను 34 ప్యాకేజీలుగా విభజించి 6300 కిలోమీటర్ల రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. వీటితోపాటు ,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో తాగునీటిపై ప్రత్యేక నిధులు మంజూరు చేయించడం జరిగిందని, ఈ పనులకు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కనగల్ లోనే శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**రైతు సంక్షేమానికి ప్రాధాన్యం..**

రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం నల్గొండ నియోజకవర్గంలో అత్యధికంగా 2,40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 1800 కోట్ల రూపాయల విలువచేసే ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు, వ్యవసాయం వస్తాయని, రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. కేంద్ర సిఆర్ఎఫ్ నిధుల ద్వారా నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు స్ట్రెయిట్ రోడ్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని, కనగల్ జంక్షన్ అభివృద్ధి ని కూడా హ్యాం రోడ్ల లో పెట్టడం జరిగిందన్నారు. వీటితోపాటు, హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే కూడా మంజూరు అయిందని, ఇదే కాక దాని పక్కనే బుల్లెట్ ట్రైన్ డిపిఆర్ కూడా సిద్ధమవుతున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న సభకు సుమారు లక్ష మంది ప్రజలు ఈ సభకు హాజరు కానున్నట్లు మంత్రి వెల్లడించారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని , ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు లేకుండా, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం అవసరమైన తాగునీరు, టెంట్లు, వాహనాలు ,ఇతర అన్ని సౌకర్యాలు సమకూర్చాలని, ఎవరు ఇబ్బంది పడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సభా వేదిక, వాహనాల పార్కింగ్ ,లైటింగ్ ,లైవ్ టెలికాస్ట్, అలాగే ఇతర ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అంతేకాక పైలాన్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులు, అనధికారులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం లో భాగంగా రైతు రుణమాఫీ తో పాటు, రైతు భరోసా ఇస్తున్నదని, మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ఉచిత బస్సు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం, అలాగే 200 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటివి చేపట్టినట్లు వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీపీఓ శంకర్ నాయక్, డీఎస్పీ శివరాం రెడ్డి , ఆర్ అండ్ బీ డిఈ గణేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# నాలుగు జిల్లాల కూడలిగా హుస్నాబాద్ అభివృద్ధి..



**హైదరాబాద్ పెన్ పవర్:** కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ, జనగామ వంటి నాలుగు ప్రధాన జిల్లాల సరిహద్దుల కూడలిగా, ఒక కీలకమైన జంక్షన్‌గా ఉన్న హుస్నాబాద్ దశాబ్దాలుగా తీవ్ర వెనుకబాటుతనానికి గురైంది. శాశ్వత సాగునీటి వనరులు లేక, పారిశ్రామికంగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో ఇక్కడి యువత, రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే, మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో, హుస్నాబాద్ నియోజకవర్గం ఇప్పుడు సరికొత్త ప్రగతి పథంలో దూసుకుపోతోంది. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, పట్టుదలతో నియోజకవర్గ రూపురేఖలు మారిపోతున్నాయి. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని ఏకంగా జిల్లా కేంద్రాలకు దీటుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 'పొన్నం మార్క్' పాలన క్షేత్రస్థాయిలో సాగుతోంది. నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయల నిధులతో విద్య, వైద్య, రవాణా, పర్యాటక, పారిశ్రామిక రంగాల్లో సరికొత్త ప్రాజెక్టులు ఆచరణాత్మక రూపం దాల్చుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా తమ సొంత ప్రాంతంలో మార్పు కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న సామాన్య ప్రజల ఆకాంక్షలు నేడు నెరవేరుతున్నాయి. నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యాన్ని స్థానికంగానే అందించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ విప్లవాత్మక అడుగులు వేశారు. గతంలో అరకొర వసతులతో ఉన్న వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ. 82 కోట్ల భారీ వ్యయంతో 250 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఈ అత్యాధునిక ఆసుపత్రి భవన నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో శరవేగంగా సాగుతున్నాయి. దీనికి తోడు ఇక్కడికి మంజూరైన పీజీ మెడికల్ కాలేజీ తో హుస్నాబాద్ వైద్య హబ్‌గా మారబోతోంది. భవిష్యత్తులో ఈ భారీ వైద్య ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే, స్థానిక పేద ప్రజలు అత్యవసర వైద్యావసరాల కోసం కరీంనగర్, హనుమకొండ లేదా హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవస్థలు, ఆర్థిక భారాలు పూర్తిగా తప్పనున్నాయి.

### 36 ఎకరాల విస్తీర్ణంలో

హుస్నాబాద్ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను చెంతకే చేర్చేందుకు మంజూరైన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణ పనులు కూడా ఊపందుకున్నాయి. విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించేలా 36 ఎకరాల విస్తీర్ణంలో, రూ. 44.12 కోట్ల భారీ నిధులతో అత్యాధునిక ల్యాబ్‌లు, తరగతి గదుల సముదాయాన్ని నిర్మిస్తున్నారు. గత సంవత్సరం ప్రారంభమైన ఇంజనీరింగ్ కాలేజీ ప్రస్తుతం తాత్కాలిక భవనాల్లో నడుస్తుండగా, త్వరలోనే శాశ్వత క్యాంపస్ అందుబాటులోకి రానుంది. ఈ విద్యా ప్రాజెక్టు పూర్తయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇండస్ట్రియల్ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు స్థానికంగానే లభించనున్నాయి, తద్వారా ఉన్నత విద్యా రంగంలో హుస్నాబాద్ సరికొత్త మైలురాయిని అధిగమించనుంది. పట్టణ రవాణా రంగాన్ని బలోపేతం చేస్తూ మున్సిపాలిటీ పరిధిలో కూడా అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. హుస్నాబాద్--కొత్తపల్లి నాలుగు వరుసల రహదారి పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి. ఈ రహదారి అందుబాటులోకి వస్తే నియోజకవర్గ కేంద్రం నుంచి కరీంనగర్‌కు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రవాణా కష్టాలు తీరనున్నాయి. అలాగే రామాయంపేట--ఎల్కతుర్తి జాతీయ రహదారి పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షిస్తూ, మిగిలిపోయిన కొద్దిపాటి పనులను ముగించడానికి అధికారులను సమన్వయం చేస్తున్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న అత్యంత కీలకమైన హుస్నాబాద్--జనగామ రహదారి విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ రహదారి విస్తరణ పనులకు త్వరలోనే పరిపాలనా అనుమతులు సాధించి, నిధులు మంజూరు చేయించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కసరత్తు ముమ్మరం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత సీసీ రోడ్లు, అధునాతన మురుగుకాల్వల నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. పట్టణంలోని ప్రధాన కూడళ్లను విస్తరిస్తూ డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌తో పట్టణాన్ని సుందరంగా మారుస్తున్నారు.

### 'మోడల్ ఇండస్ట్రియల్ పార్క్'

రవాణా, మౌలిక వసతులతో పాటు స్థానిక నిరుద్యోగ యువతకు నియోజకవర్గంలోనే ఉపాధి, పారిశ్రామిక అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా 'మోడల్ ఇండస్ట్రియల్ పార్క్' ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ పారిశ్రామిక పార్కుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అత్యంత వేగంగా జరుగుతోంది. అధికారులు ఇప్పటికే భూములను గుర్తించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగవంతం చేయడంతో పరిశ్రమల స్థాపనకు మార్గం సుగమం అవుతోంది. ఈ ఇండస్ట్రియల్ పార్క్ అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, స్థానిక వాణిజ్య రంగాలు కూడా కొత్త ఊపును సంతరించుకోనున్నాయి. నియోజకవర్గ రైతాంగానికి జీవనాడి అయిన గౌరవెల్లి సాగునీటి ప్రాజెక్టు ప్రధాన కాలువల నిర్మాణం, భూసేకరణ సమస్యలపై కూడా మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వరుస సమీక్షలు జరుపుతూ, భూ నిర్వాసితుల ఇబ్బందులను పరిష్కరిస్తూ కాలువల పనులకు క్షేత్రస్థాయిలో ఉరుకులు పెట్టిస్తున్నారు. గోదావరి జలాలను ప్రతి ఎకరాకు చేరవేసేలా పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షిస్తుండటం విశేషం. పట్టణ పర్యాటక రంగానికి మణిహారంగా నిలిచేలా హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువును భారీ నిధులతో పునరుద్ధరిస్తున్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా ఈ చెరువుపై రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అత్యంత ప్రతిష్టాత్మకమైన 'హృదయాకార గ్లాస్ బ్రిడ్జి' నిర్మాణ పనులను చేపట్టారు. అత్యాధునిక సాంకేతికత, అద్భుతమైన డిజైన్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ గ్లాస్ బ్రిడ్జ్ పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి, ఇది త్వరలోనే ప్రారంభం కానుంది. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు దీనికి తోడుగా జిల్లాలగడ్డ వద్ద అత్యాధునిక అర్బన్ పార్కు (పట్టణ ప్రకృతి వనం) పనులను వేగవంతం చేశారు. పచ్చని చెట్లు, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలతో ఈ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. చారిత్రాత్మక మహాసముద్రం గండి ప్రాంతాన్ని కూడా పర్యాటక స్పాట్‌గా తీర్చిదిద్దే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎల్లమ్మ చెరువు గ్లాస్ బ్రిడ్జి, జిల్లాలగడ్డ పార్కు, మహాసముద్రం గండి ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే హుస్నాబాద్ పట్టణ పర్యాటక రంగానికి రాష్ట్రస్థాయిలో సరికొత్త గుర్తింపు రానుంది.

### మంత్రి చొరవతో అద్భుతమైన మార్పు

మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టుదలతో కూడిన నాయకత్వం, నియోజకవర్గ వికాసంపై ఆయనకున్న స్పష్టమైన దార్శనికత హుస్నాబాద్ ప్రగతిని సరికొత్త శిఖరాలకు చేరుస్తోంది. కేవలం అధికారిక ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రతీ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తూ పనుల వేగాన్ని పెంచడం ఆయన పనితీరుకు అద్దం పడుతోంది. ఎన్నో ఏళ్లుగా నత్తనడకన సాగిన పనుల్లో మంత్రి చొరవ వల్ల అద్భుతమైన మార్పు కనిపిస్తోందని స్థానికులు కొనియాడుతున్నారు. హుస్నాబాద్–జనగామ రహదారి విస్తరణ ప్రతిపాదనలతో పాటు కాలువల భూసేకరణ సమస్యలకు, ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణకు, జిల్లాలగడ్డ అర్బన్ పార్కు, ఎల్లమ్మ చెరువు పర్యాటక ప్రాజెక్టులకు సత్వరమే మోక్షం కలిగించేలా యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ ఆయన ముందుకు సాగుతున్న తీరు అభినందనీయం. జిల్లా కేంద్రాలకు దీటుగా హుస్నాబాద్ రూపురేఖలు మారబోతున్న తరుణంలో, ఈ అభివృద్ధి ప్రస్థానం ఇక్కడి సామాన్యుడి జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతోంది. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల స్థానిక వ్యాపార, వాణిజ్య రంగాలు కూడా కొత్త ఊపును సంతరించుకోనున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ మార్పులు హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కేవలం ఒక నియోజకవర్గ కేంద్రంగానే కాకుండా, చుట్టుపక్కల వందలాది గ్రామాలకు ఒక పెద్ద ఆర్థిక, విద్యా హబ్‌గా మార్చబోతున్నాయి. ప్రజల నిండైన నిరీక్షణను, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ శ్రమ, హుస్నాబాద్ చరిత్రలో 'పొన్నం మార్క్' సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఆ ఆడియో క్లిప్ నకిలీది.. మహేశ్ గౌడ్ నాకు తమ్ముడితో సమానం: క్రమశిక్షణ కమిటీకి షబ్బీర్ అలీ వివరణ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో క్లిప్‌పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి పార్టీ క్రమశిక్షణా కమిటీ పంపిన లేఖకు ఆయన ఘాటైన వివరణ ఇచ్చారు. ఆ ఆడియో క్లిప్ పూర్తిగా నకిలీదని, ఎవరో కావాలనే సృష్టించిన కల్పితమైన అంశమని ఆయన స్పష్టం చేశారు. "నాపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. క్రమశిక్షణ కమిటీ ఈ విషయమై నన్ను వివరణ కోరడానికి ముందే.. నాపై జరుగుతున్న దుష్ప్రచారంపై నేను పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయించాను" అని వెల్లడించారు. తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### పార్టీని బలహీనపరిచేందుకే ఈ కుట్ర..

సమాజంలో, పార్టీలో తనకున్న ప్రతిష్టను దెబ్బతీయడంతో పాటు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలహీనపరచాలనే ఒక పక్కా ప్రణాళికతోనే కొందరు ఈ తరహా కుట్రలకు తెరలేపారని షబ్బీర్ అలీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను పార్టీ శ్రేణులు నమ్మవద్దని, కుట్రదారుల వెనుక ఉన్న అసలు సూత్రధారులను త్వరలోనే బయటపెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ నాకు సోదరుడు లాంటి వాడని అన్నారు. 'ఎక్కడా మహేశ్ గౌడ్ గురించి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు. మా ఇద్దరి మధ్య దూరం పెంచేందుకు కుట్ర జరుగుతోంది. 45 ఏళ్లుగా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాను. పార్టీకి నష్టం జరిగే పని ప్రాణం పోయినా చేయను' అని షబ్బీర్ అని చెప్పుకొచ్చారు.

# బిల్ కలెక్టర్లు, కరోబార్ల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి సీతక్క



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. ఆదివారం ప్రగతి భవన్‌లో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బిల్ కలెక్టర్లు, కరోబార్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉద్యోగుల జీతాలను పెంచి, ప్రతి నెలా నేరుగా వారి శాలరీ అకౌంట్లలోనే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నర్సింహులు, పిల్లి రవి యాదవ్,మేకల శ్రీధర్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫ్రీ ప్రైమరీ స్కూళ్లలో చేరితేనే చిన్నారుల సమగ్ర వికాసం



**హైదరాబాద్ పెన్ పవర్:** చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ప్రభుత్వ ఫ్రీ ప్రైమరీ స్కూళ్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని నంచరు ఫ్రీ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు కే.సంతోష పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు పరుగులు తీయకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కే.సంతోష ప్రస్తుత కాలంలో ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, యూనిఫాంలు, పుస్తకాలు, రవాణా ఖర్చులు సాధారణ కుటుంబాల పై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని అన్నారు. పిల్లల చదువు కోసం అనేక కుటుంబాలు అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.అయితే ప్రభుత్వం నిర్వహిస్తున్న ఫ్రీ ప్రైమరీ స్కూళ్లలో అదే స్థాయి విద్యతో పాటు అనేక ఉచిత సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రి, పోషకాహారంతో కూడిన రెండు పూటల భోజనం, పరిశుభ్రమైన తరగతి గదులు, సురక్షిత వాతావరణం కల్పిస్తున్నారని చెప్పారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు చిన్నారుల వయస్సుకు అనుగుణంగా ఆటల ద్వారా బోధన అందిస్తూ వారి మానసిక, శారీరక, సామాజిక వికాసానికి తోడ్పడుతున్నారని వివరించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం తమ 3, 4, 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను ఫ్రీ ప్రైమరీ స్కూళ్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల పై ఉన్న అపోహలను విడనాడి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన బోధన చిన్నారుల విద్యాభివృద్ధికి దోహదపడుతున్నాయని ఆమె తెలిపారు.

# బడికి స్వాగతం.. శ్రమదానంతో స్కూల్ దారి శుభ్రం చేసిన సర్పంచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఖానాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో శ్రమదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మార్నింగ్ వాక్‌కు వచ్చిన యువకులు, గ్రామస్తులతో కలిసి సర్పంచ్ స్వయంగా పాఠశాల ఆవరణతో పాటు పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారిని శుభ్రం చేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాల ఆవరణలో పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. దీంతో పాములు, తేళ్లు వంటి విష కీటకాల బెడద తొలగి విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు కొత్త ఉత్సాహంతో బడికి వస్తారని, వారికి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని తెలిపారు. 'మన ఊరు – మన బడి – మన బాధ్యత' అనే నినాదంతో ఈ శ్రమదానం చేపట్టినట్టు తెలిపారు. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. 'స్వచ్ఛ ఖానాపురం' లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. శ్రమదానంలో పాల్గొన్న యువకులను సర్పంచ్ అభినందించారు. తమ చదువుకున్న పాఠశాలను స్వయంగా శుభ్రం చేసుకోవడం ఆనందంగా ఉందని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రమ్ బైక్- సజ్జనార్ ఏమన్నారంటే!



**హైదరాబాద్  పెన్ పవర్:** వర్క్ ఫ్రమ్ హోమ్(ఇంటి నుంచి పని) గురించి తెలుసు. కరోనా సమయంలో దాదాపు అన్ని ఐటీ సెక్టార్లు.. మీడియాలో ఎడిటోరియల్ సెక్షన్ వంటివి కూడా వర్క్ ఫ్రమ్ హోమ్‌ను అలవాటు చేసుకుంది. ఇటీవల ఇంధన కొరత.. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో మరోసారి వర్క్ ఫ్రమ్ హోమ్.. అనే మాటను సాక్షాత్తూ ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. వీలైతే.. ఇంధన వినియోగం తగ్గించేందుకు కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్‌ను మరోసారి అందుబాటులోకి తేవాలని సూచించారు. సో.. మొత్తంగా వర్క్ ఫ్రమ్ హోమ్ గురించి అందరికీ తెలిసిందే.

**హైదరాబాద్ టు బెంగళూరు..**

ఇటీవలకాలంలో వర్క్ ఫ్రమ్ బైక్/ కార్ కల్చర్ పెరుగుతోంది. కారణాలు ఏవైనా.. బైకులపై వెళ్తున్న వారు.. తమ ముందున్న ఆయిల్ ట్యాంకుపై ల్యాప్‌ట్యాప్‌ను పెట్టుకుని.. పనిచేస్తూ.. చెవిలో ఇయర్ ఫోన్స్ ద్వారా.. సంభాషిస్తూ.. కనిపిస్తున్నాయి. ఇక, కారులో వెళ్తున్న వారు కూడా.. దాదాపు ఇలానే తమ ల్యాప్‌ట్యాప్ పెట్టుకుని పనిచేస్తున్న వీడియోలు కూడా హల్ చల్ చేస్తున్నాయి. ఈ సంస్కృతి బెంగళూరులో ప్రారంభమై.. ప్రస్తుతం హైదరాబాద్ వరకు విస్తరించింది. వాస్తవానికి బైకుపై ప్రయాణించేవారు.. మొబైల్ ఫోన్ మాట్లాడడమే నేరంగా భావిస్తారు. దాదాపు రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం కూడా ఉంది. అలాంటిది ఏకంగా బైకులపై ల్యాప్ టాప్ పెట్టుకుని.. చెవిలో ఫోన్లు పెట్టుకుని పనిచేస్తూ.. రద్దీ రహదారులపై దూసుకుపోతున్న ఐటీ ఉద్యోగులు.. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఓ ఐటీ ఉద్యోగి హైదరాబాద్‌లో వీధుల్లో రయ్యన ముందుకు సాగుతూ.. తన ముందున్న ల్యాప్‌ట్యాప్‌లో వర్క్ చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. కారులో వెళ్తున్న వారు ఈ వీడియో తీసి.. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇది కాస్తా.. హైదరాబాద్ సీపీగా ఉన్న సజ్జనార్ దృష్టిలో పడింది. దీనిపై ఆయన ఆసక్తిగా స్పందించారు.

**ఆత్రం ఎక్కువైతే..**

ఏపని చేసేందుకైనా ఒక పద్ధతి ఉంటుందని.. ఇలా రోడ్డుపై ప్రయాణిస్తూ.. ల్యాప్‌ట్యాప్‌లో పనిచేయడం.. అత్యంత ప్రమాదకరమ ని హెచ్చరించారు. --ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుంది. కానీ, ప్రాణాలను పణంగా పెట్టి ఇలా వర్క్ ఫ్రమ్ బైక్ చేయడం చూస్తుం టే... ఆత్రం ఎక్కువైతే ప్రాణం మీదకు వస్తుంది అనే మాట అక్షరాలా నిజమనిపిస్తోంది. రోడ్డు మీద మీ ఏకాగ్రత ఒక్క క్షణం తప్పి నా, అది మీ ప్రాణానికే కాదు, పక్కన వెళ్లే అమాయకుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం. గుర్తుంచుకోండి. కడుపు నింపుకోవడానికి చేసే పని, కడతేర్చేలా ఉండకూడదు. దయచేసి రోడ్డుపై ఇలాంటి బాధ్యతారాహిత్యమైన పనులు మానేయండి. సురక్షితంగా ప్రయాణించి, క్షేమంగా మీ గమ్యస్థానాలకు చేరుకోండి.-- అని సూచించారు.

# మళ్లీ అఘోరీ ఎంట్రీ.. ఈ సారి ఏ అమ్మాయితోనంటే..?





**హైదరాబాద్  పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'లేడీ అఘోరీ' అలియాస్ అల్లూరి శ్రీనివాస్ మళ్లీ తెరపైకి వచ్చాడు. గతంలో పలువురు మహిళలను మోసం చేసినట్లు ఆరోపణలతో జైలు పాలైన ఇతడు, తాజాగా మరో యువతితో కలిసి ఉన్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో ఆ యువతి ఎవరంటూ నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోను షేర్ చేస్తూ.. 'శీనుగా.. నీకు పెండ్లిగాని మగపోరల ఉసురు తలుగుడు పక్కారా' అంటూ ఓ నెటిజన్ తీవ్రస్థాయిలో విమర్శిస్తూ వీడియో పోస్ట్ చేశారు.వైరల్ వీడియోలో అఘోరీ శ్రీనివాస్ చేతిలో పెంపుడు కుక్కను పట్టుకుని కనిపించాడు. పక్కనే యువతి అతనితో సరదాగా సంభాషణ చేస్తోంది. చుట్టు పక్కల రాజస్థాన్ నెంబర్ ప్లేట్ గల కార్లు వీడియోలో కన్పిస్తున్నాయి.

**వర్షిణితో రహస్య వివాహం..**

గతంలో ఏపీలోని మంగళగిరి ప్రాంతానికి చెందిన వర్షిణి అనే బీటెక్ విద్యార్థినిని మత్తుమందు ఇచ్చి, వశపరుచుకుని కిడ్నాప్ చేసినట్లు శ్రీనివాస్‌పై ఆరోపణలు వచ్చాయి. ఆమెను మధ్యప్రదేశ్‌లోని ఓ చిన్న ఆలయంలో రహస్యంగా పెళ్లి చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన తలంబ్రాల వీడియోలు అప్పట్లో తెగ వైరల్ అయ్యాయి. తమ కుమార్తెను, కుమారుడిని శ్రీనివాస్ ఇంట్లోనే లైంగికంగా వేధించాడంటూ వర్షిణి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు శ్రీనివాస్ చెర నుంచి వర్షిణిని రక్షించారు. అతనొక మోసగాడని వర్షిణి ఆ తర్వాత అతడి నుంచి విడిపోయింది.

**మహిళా ప్రొడ్యూసర్‌కు బ్లాక్‌మెయిల్..**

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలానికి చెందిన ఒక మహిళా ప్రొడ్యూసర్‌ను సైతం ఇతడు ఘోరంగా మోసం చేసినట్లు ఆరోపించింది. సమస్యలు తీరుస్తానని నమ్మించి 'యోని పూజ' పేరుతో ఆమె వద్ద నుంచి ఏకంగా రూ.10 లక్షలు వసూలు చేశాడని.. అదనంగా మరో రూ.5 లక్షలు ఇవ్వాలని, లేకపోతే మంత్ర శక్తులు, చేతబడులతో కుటుంబాన్ని అంతమొందిస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడని.. బాధితురాలి ఫిర్యాదుతో మోకిలా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పరారీలో ఉన్న ఇతడిని యూపీ సరిహద్దుల్లో అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**బలవంతపు పెళ్లిళ్లు, లైంగిక వేధింపులు**

శ్రీనివాస్ అరెస్ట్ అయిన తర్వాత బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చారు. కరీంనగర్‌కు చెందిన మరో మహిళ మీడియా ముందుకు వచ్చి, గతంలో తనను కూడా బలవంతంగా తాళి కట్టి మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్ని క్రిమినల్ కేసులు, నేర చరిత్ర ఉన్నప్పటికీ.. తాజాగా అఘోరీ శ్రీనివాస్ మరో కొత్త అమ్మాయితో వీడియోల్లో దర్శనమివ్వడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# స్కూళ్లు రీ ఓపెన్.. వెంటాడుతున్న 'అమావాస్య' భయం

**హైదరాబాద్  పెన్ పవర్:** వేసవి సెలవుల అనంతరం తెలంగాణ లో రేపటి నుంచి పాఠశాలలు తెరచుకోనున్నాయి. సాధారణంగా షెడ్యూల్ ప్రకారం జూన్ 12 వరకే సమ్మర్ హాలిడేస్ ముగియాల్సి ఉండగా.. రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్కార్ సెలవులను జూన్ 14 వరకు పొడిగించింది. దీంతో సోమవారం నుంచి అంటే రేపటి నుంచి విద్యార్థులు తిరిగి బడిబాట పట్టనున్నారు. అయితే, మొదటి రోజే స్కూళ్లకు పిల్లలను పంపే విషయంలో కొందరు తల్లిదండ్రులు భయపడుతున్నారు. అందుకు కారణం రేపు సోమవారం అమావాస్య కావడమేనని తెలుస్తోంది. జ్యోతిష్య నియామాలు, నమ్మకాల ప్రకారం అమావాస్య రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని కొందరు భావిస్తున్నారు. ఇక అమావాస్య కాదని మరుసటి రోజు పంపుదామంటే.. అది మంగళవారం అవుతుంది. ఈ సెంటిమెంట్ల కారణంగా సోమ, మంగళవారాల్లో పిల్లల్ని స్కూళ్లకు పంపకుండా.. నేరుగా బుధవారం నుంచి పంపాలని చాలామంది తల్లిదండ్రులు ఫిక్స్ అయ్యారు.

సర్వంసిద్ధం చేసిన విద్యాశాఖ..

మరోవైపు తల్లిదండ్రులు పిల్లలను సెంటిమెంట్‌తో బడికి పంపేందుకు వెనుకడుగు వేస్తుంటే.. విద్యాశాఖ మాత్రం స్కూళ్ల పున:ప్రారంభానికి

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు రేపటి నుంచి యథావిధిగా నడవనున్నాయి. కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, మౌలిక వసతులను సిద్ధం చేశారు. ఎండల తీవ్రత ఇంకా పూర్తిగా తగ్గకపోవడంతో పాఠశాలల్లో తాగునీరు, ఓఆర్ఎస్ (రాగా) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులు యాజమాన్యాలకు సూచించారు.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# కవిత చెల్లెమ్మకు చెక్ పెట్టాల్సిందేనా ?



**హైదరాబాద్  పెన్ పవర్:** రెండు తెలుగు రాష్ట్రాలలో చెల్లెమ్మలు కొంగు బిగించి అన్నయ్యలనే సవాల్ చేస్తున్నారు. అప్పట్లో అన్నదమ్ముల సవాల్ అని ఒక సినిమా వచ్చింది. కానీ ఇపుడు చూస్తే కనుక అన్నా చెల్లెళ్ళ సవాల్ అని కొత్తగా తీయాల్సి ఉంటుందేమో. ఏపీలో వైసీపీ అధినేత జగన్ ఓటమికి కూటమి కారణం అయినా ఆయనకు కనీసం విపక్ష స్థానం కూడా దక్కలేకపోవడానికి మాత్రం కారణం చెల్లెమ్మ షర్మిల అన్నది అందరికీ తెలిసిందే. వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా ఉన్న రాయలసీమలో సైతం ఆ పార్టీకి ఏడంటే ఏడు సీట్లు దక్కాయి అంటే షర్మిల కొంగు పట్టి పులివెందులలో జనాన్ని వేడుకున్న విన్నపాలు ఫలించాయని కూడా విశ్లేషిస్తారు.

**బీఆర్ఎస్ కి కవిత గుబులు :**

ఇలా కళ్ళ ముందు ఏపీలో చెల్లెమ్మ షర్మిల ఎపిసోడ్ ఉండగానే తెలంగాణాలో మరో చెల్లెమ్మ ఆగ్రహించింది. కల్వకుంట్ల వారి ఇంటి ఆడపడుచు కవిత సొంత పార్టీ నుంచి సొంత వారి నుంచి వేరుపడింది. తనకంటూ ప్రత్యేక అస్థిత్వం కోసం ఆమె ఏకంగా ఒక పార్టీనే స్థాపించారు. అంతవరకూ ఓకే అనుకున్నా ఆ పార్టీ పేరు చూసిన దగ్గర నుంచే బీఆర్ఎస్ గుండెలలో గుబులు రేగుతోంది అని అంటున్నారు. తెలంగాణా రక్షణ సేన పేరుత కవిత ఎన్నికల సంఘం ముందు రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే దానిని అలా ఫుల్ ఫాం లో ఆమె పిలవడం లేదు. షార్ట్ కట్ చేసి టీఆర్ఎస్ అని పిలుస్తున్నారు. టీఆర్ఎస్ అంటే జనాల్లో ఒక బ్రాండ్. అది ఒక ఉద్యమ పార్టీ. తెలంగాణా అంతరాత్మగా నిలిచిన పేరు. దాని వల్లనే ఎన్నో విజయాలను కేసీఆర్ అందుకున్నారు. ఎపుడైతే బీఆర్ఎస్ గా మార్చి 2023 ఎన్నికలకు వెళ్లారో నాటి నుంచే వరస పరాజయాలు దక్కాయి. దాంతో తమ పార్టీ పేరుని టీఆర్ఎస్ గా మళ్లీ మారుద్దామని అనుకుంటూండగానే కవిత టీఆర్ఎస్ పేరుతో ముందుకు వచ్చింది. దీంతో గులాబీ నేతలలో కలవరం రేగుతోంది అని అంటున్నారు.

**ఎన్నికల సంఘం ముందుకు :**

ఈ క్రమంలో కవిత పెట్టిన కొత్త పార్టీతో తమకు లేని పోని ఇబ్బందులు వస్తాయని ముందే గ్రహించిన బీఆర్ఎస్ ఇపుడు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయిస్తోంది. కవిత టీఆర్ఎస్ మీద తమకు ఉన్న అభ్యంతరాలను తెలియచేస్తూ తాజాగా లేఖను అందచేయడం విశేషం. తమకు ఆ పార్టీ పేరు మీద అభ్యంతరాలు ఉన్నాయని స్పష్టంగా బీఆర్ఎస్ ఈసీకి చెప్పేసింది. అయితే ఏప్రిల్ లో కవిత పార్టీకి పేరుని ఖరారు చేస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. కానీ రెండు నెలల తరువాత బీఆర్ఎస్ ఇపుడు స్పందించడం విశేషం అని అంటున్నారు.

**టీఆర్ఎస్ గానే వెళ్తే :**

కవిత తన పార్టీని టీఆర్ఎస్ గా జనంలో ఎస్టాబ్లిష్ చేస్తున్నారు. ఆ పేరుతో వెళ్తే కచ్చితంగా తనకు సానుకూల ఫలితాలు వస్తాయని ఆమె నమ్ముతున్నారు. పైగా ఆమె కేసీఅర్ కుమార్తె. టీఆర్ఎస్ లో చురుకుగా వ్యవహరించిన నాయకురాలు. ఇవన్నీ ఆమెకు అడ్వాంటేజ్ గా మారుతాయని అంటున్నారు. ఇక టీఆర్ఎస్ అంటే గెలుపు సెంటిమెంట్ ఉండనే ఉంది. ఇదే ఇపుడు కవితకు బీఆర్ఎస్ నేతలకు మధ్య సరికొత్త లడాయికి కారణంగా కనిపిస్తోంది అని అంటున్నారు.

**అంతా గందరగోళమేనా :**

రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు. ఇక ఓటర్ల విషయం తీసుకున్నా కూడా వారు పేరు దగ్గర గుర్తు దగ్గర గందరగోళంలో పడిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఎన్టీఆర్ తెలుగుదేశం పేరుతో పార్టీని ఏర్పాటు చేసి లక్ష్మీ పార్వతి ఎన్నికలకు వెళ్తే 1996లో ఆ పార్టీకి గణనీయంగా ఓట్లు వచ్చాయి. ఫలితంగా టీడీపీకి దక్కాల్సిన ఎంపీ సీట్లు బాగా కుదించుకు పోయాయి. ఇలా గుర్తులు వేరు అయినా పార్టీ పేర్లలో పోలిక వల్లనే ఈ గందరగోళం జరిగింది అన్న విశ్లేషణలు ఉన్నాయి. అందుకే బీఆర్ఎస్ జాగ్రత్త పడుతోంది. బీఆర్ ఎస్ పాతికేళ్ళ వయసు ఉన్న పార్టీ పెద్ద పార్టీ. అందువల్ల ఆ పార్టీ అభ్యంతరాలను ఈసీ సీరియస్ గానే పరిశీలిస్తుంది అని అంటున్నారు. దాంతో కవిత పార్టీ పేరుని ఈసీ మార్చుకోవాలని కోరుతుందా లేక ఏమి చేస్తుంది అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉంది. ఏది ఏమీనా కవిత చెల్లెమ్మకు ఆదిలోనే చెక్ పెట్టాలని బీఅర్ఎస్ భావిస్తోంది అంటే ఆలోచించాల్సిన విషయమే అని అంటున్నారు.

# సింగరేణి సంస్థ సర్వతో ముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం...



**హైదరాబాద్  పెన్ పవర్:** : సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ సందర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి రాష్ట్ర ఐ.టి. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సింగరేణి సిఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డి.సి.పి. ఎ.భాస్కర్, సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, సింగరేణి కార్మిక సంఘం ప్రతినిధి జనక్ ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఓపెన్ కాస్ట్ మైన్ సందర్శనలో భాగంగా రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అంశాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ 10, 11 బొగ్గు ఉత్పత్తి, బొగ్గు నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించడం జరిగిందని తెలిపారు.

**రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి రావాలి**

కార్మికులు శ్రమ, చెమట తో బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థను అభివృద్ధి చేయడమే కాకుండా దేశానికి వెలుగులు అందిస్తున్నారని, వారి ఆత్మ గౌరవం కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వీటిని అపహాస్యం చేస్తూ కొంతమంది అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి రావాలని తెలిపారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ

పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో నవీకరించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని, సింగరేణి కార్మికుల పిల్లలకు యు.పి.ఎస్.సి. పరీక్షలు, ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వయంతో సింగరేణి బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేసి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, మేయర్ దర్ని మధుకర్, సంబంధిత శాఖల అధికారులు, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరెరే.. కాపాడలేకపోయిన నోరా ఫతేహి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫుట్ బాల్ ప్రపంచకప్- 2026 ఆతిథ్య దేశాలలో ఒకటైన కెనడాకు టొరంటో స్టేడియంలో జరిగిన ప్రారంభ వేడుక ఒక చారిత్రాత్మకమైన సందర్భం. తమ దేశ సంస్కృతి, చరిత్ర, సంగీతాన్ని ప్రపంచ ఫుట్‌బాల్ అత్యున్నత వేదికపై పరిచయం చేసుకునేందుకు కెనడాకు దక్కిన అద్భుతమైన అవకాశం ఇది. అయితే దురదృష్టవశాత్తూ ఈ ఈవెంట్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిందని విమర్శలొస్తున్నాయి. ఒకరోజు ముందు మెక్సికో సిటీ స్టేడియంలో జరిగిన ఓపెనింగ్ సెర్మనీలో కనిపించిన జోష్, భారీ శబ్దాలు ఇక్కడ టొరంటోలో ఎక్కడా కనిపించలేదు. శుక్రవారం వర్కింగ్ డే కావడం వల్లో ఏమో కానీ.. స్టేడియంలో చాలా సీట్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. -బాహుబలి- చిత్రంలోని -మనోహరి- పాటతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన నోరా ఫతేహి ఈ వేడుకలో తన ప్రదర్శనతో సందడి చేసినా ఈ భారీ ఈవెంట్‌కు ఆశించిన క్రేజ్ తీసుకురావడంలో ఆమె కూడా విఫలమైందనే చెప్పాలి.

నిజానికి మెక్సికో వేడుకలతో పోలిస్తే కెనడియన్ వేడుకల్లో ఒక మంచి కథాంశం (మొజాయిక్ కాన్సెప్ట్) కనిపించింది. జెండాల నుండి యూనిఫారాల వరకు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించేలా ప్రణాళిక చేశారు. కార్యక్రమం ప్రారంభంలో కెనడాకు చెందిన ఆదివాసీ (ఇండిజినస్) సంస్కృతికి అద్భుతమైన గౌరవం లభించింది. మానిటోబాకు చెందిన సింగర్-సాంగ్‌రైటర్ విలియం ప్రిన్స్ వేదికపై నిలిచి ...--తీరాల నుండి తీరాల వరకు...ఈ భూమి మొదటి ప్రజల నుండి మనం ఇక్కడ సమావేశమయ్యాము.. ఇది ఒక క్షణం మాత్రమే కాదు.. నిజమైన అనుబంధం-- అంటూ ప్రపంచానికి స్వాగతం పలికారు. కెనడా ఆదివాసీ సంస్కృతి అనేది పాటలు, కళలు, నృత్యాల సమాహారమని ఆయన అద్భుతంగా వివరించారు.

కానీ ఆ తర్వాత ఈ వేడుక పూర్తిగా ఒక కమర్షియల్ ఫిఫా ప్రొడక్ట్‌లా మారిపోయింది. కెనడా దేశం నీల్ యంగ్, ది వీకెండ్ వంటి గొప్ప సంగీత దిగ్గజాలను ప్రపంచానికి అందించింది. ఆ స్థాయి సంగీత వైభవాన్ని చూపించే అవకాశం ఉన్నా నిర్వాహకులు దాన్ని వదిలేశారు. గాయని అలెస్సియా కారా స్టేజ్ మధ్యలో ఉన్న ఒక గోల్డెన్ బాల్ నుండి ఎరుపు రంగు ట్రాక్‌సూట్‌లో వచ్చి తన పాటలతో ప్రదర్శన ఇచ్చింది. ఆమె పాడుతున్నప్పుడు చుట్టూ కెనడియన్ ప్రకృతి, డాల్ఫిన్లు, మూస్ వంటి జంతువుల విజువల్స్ ప్రదర్శించారు. ఆ తర్వాతే మనోహరి బ్యూటీ నోరా ఫతేహి -సీర్ సీర్- పాటతో స్టేజ్‌పైకి ఎంట్రీ ఇచ్చింది. ముందే రికార్డ్ చేసిన సాంగ్‌కు పెర్ఫార్మ్ చేసినట్లు అనిపించినా... నోరా తన గ్లామర్ స్క్రీన్ ప్రెజెన్స్ - డ్యాన్స్ మూమెంట్స్‌తో స్టేజ్ పై కాస్త ఎనర్జీని తీసుకురావడానికి ప్రయత్నించింది. కానీ ఈ నర్తకి ఒంటరి పోరాటం ఈవెంట్‌ను పూర్తిగా కాపాడలేకపోయింది.

ఈ 15 నిమిషాల వేడుకలో అత్యుత్తమ ప్రదర్శన పాలస్తీనియన్-చిలీకి చెందిన గాయని ఎలియానా- కెనడియన్ సింగర్ జెస్సీ రేయెజ్ ల వల్ల సాధ్యమైంది. వారిద్దరూ కలిసి పాడిన -ఇల్యూమినేట్- సాంగ్ ఈ ఓపెనింగ్ సెర్మనీకే హైలైట్‌గా నిలిచింది. మెక్సికోలో షకీరా పాడిన పాట కంటే ఈ టోర్నమెంట్ సాంగ్ చాలా బలంగా అనిపించింది.

చివరి ప్రదర్శనలు బాగున్నా అప్పటికే ఈ ప్రారంభ వేడుక ఒక అద్భుతమైన ఆరంభంలా కాకుండా.. ఏదో మమ అనిపించిన కార్యక్రమంలా మిగిలిపోయింది. మెక్సికో, కెనడా రెండు దేశాలూ ఊరించినంత స్థాయిలో ఓపెనింగ్ వేడుకలు అలరించలేకపోయాయి. ఇప్పుడు అందరి దృష్టి అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న చివరి ప్రారంభ వేడుకపై పడింది. ఈ ప్రదర్శనకు పాప్ స్టార్ కేటీ పెర్రీ నాయకత్వం వహించనుండగా విక్టరీ సాధ్యమేననే టాక్ వినిపిస్తోంది. మెక్సికో, కెనడాలు మిగిల్చిన వెలితిని పూడ్చి ఈ ప్రపంచకప్ వేడుకల వైభవాన్ని అమెరికా అయినా కాపాడుతుందో లేదో చూడాలి.

# చిన్నారిని ముద్దు చేసిన మోదీ.. వీడియో వైరల్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల్లో ప్రవాస భారతీయులు చూపే ఆప్యాయత, హడావుడి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తాజాగా ఆయన ఫ్రాన్స్ పర్యటనలోనూ అదే తరహా దృశ్యాలు పునరావృతమయ్యాయి. ఫ్రాన్స్‌లోని ప్రముఖ నగరమైన నైస్ కు చేరుకున్న ప్రధాని మోదీకి అక్కడి భారత సంతతి ప్రజలు అత్యంత ఘనంగా వైభవంగా స్వాగతం పలికారు. అయితే ఈ స్వాగత వేడుకల్లో జరిగిన ఒక అందమైన సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తోంది.

**చిన్నారిపై మోదీ చూపిన ఆప్యాయత.. నెటిజన్లు ఫిదా**

స్వాగత కార్యక్రమానికి హాజరైన ప్రవాస భారతీయుల గుంపులో ఉన్న ఒక చిన్నారి ప్రధాని మోదీ దృష్టిని ఆకర్షించింది. ఆ చిన్నారిని చూడగానే ఎంతో మురిసిపోయిన మోదీ వెంటనే ఆమెను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఎత్తుకుని ముద్దు పెట్టుకున్నారు. ఆ తర్వాత ఆ చిన్నారితో కాసేపు సరదాగా ముచ్చటిస్తూ, ఎంతో ప్రేమగా పలకరించారు. దేశ ప్రధాని అంతటి స్థానంలో ఉండి కూడా ప్రోటోకాల్‌ను పక్కన పెట్టి ఒక చిన్నారిపై ఆయన చూపిన వాత్సల్యం అక్కడున్న వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ హృదయపూర్వక దృశ్యాలను అక్కడి వారు తమ కెమెరాల్లో బంధించగా ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా వేదికలపై విపరీతంగా వైరల్ అవుతోంది. మోదీలోని మాతృహృదయాన్ని, పిల్లల పట్ల ఆయనకున్న ప్రేమను నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.



**సాంస్కృతిక నృత్యాలు.. మారుమోగిన 'భారత్ మాతా కీ జై' నినాదాలు**

ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు నైస్ నగరంలో ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చేతుల్లో భారత జాతీయ జెండాలను పట్టుకుని "భారత్ మాతా కీ జై" అంటూ వారు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది.

**ప్రత్యేక ఆకర్షణగా భారతీయ నృత్యాలు**

ఈ స్వాగత వేడుకల్లో భారతీయ యువతులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వారు చేసిన నృత్యాలను ప్రధాని మోదీ ఎంతో ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆ కళాకారుల దగ్గరకు వెళ్లి వారిని ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా అక్కడికి వచ్చిన ప్రవాస భారతీయులతో మోదీ ఆత్మీయంగా ముచ్చటించి వారి కుశలప్రశ్నలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

**భావోద్వేగానికి గురైన ప్రధాని.. 'ట్విట్టర్' వేదికగా స్పందన**

నైస్ నగరంలో లభించిన అపూర్వ స్వాగతంపై ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ఎంతో భావోద్వేగంతో స్పందించారు. "మనం మాతృభూమికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ దేశంతో మన ప్రవాస భారతీయుల అనుబంధం ఎంతో బలంగా కొనసాగుతోంది" అని మోదీ పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విదేశీ గడ్డపై కూడా వారు ఎంతో గౌరవంగా నిలబెడుతున్నారని ఆయన కొనియాడారు. నైస్ నగరంలో లభించిన ఈ ఆత్మీయ స్వాగతం, ప్రేమ తనకు ఎంతో ఆనందాన్ని, తృప్తిని కలిగించాయని ప్రధాని ట్వీట్ చేశారు.

ప్రస్తుతం ఈ పర్యటనకు సంబంధించిన ఫోటోలు, చిన్నారి వీడియో ఇంటర్నెట్‌లో ట్రెండింగ్‌లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులు ఈ వీడియోను షేర్ చేస్తూ "ఇది కదా మన దేశ నాయకుడి గొప్పతనం" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# వైసీపీ అఫీషియల్ ఫేస్‌బుక్ అకౌంట్ బ్లాక్? హ్యాకింగ్ ఘటన తర్వాత కీలక పరిణామం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ ఖాతా ప్రస్తుతం నెటిజన్లకు అందుబాటులో లేకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిరంతరం పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ విధానాలపై పోస్టులతో యాక్టివ్‌గా ఉండే ఈ అధికారిక పేజీ కోసం ఫేస్‌బుక్‌లో వెతికితే " భారతదేశంలో ఈ ఖాతా అందుబాటులో లేదు " అనే సందేశం కనిపిస్తోంది. దీంతో ఈ అకౌంట్‌ను మెటా సంస్థ బ్లాక్ చేసిందా? అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**అసలేం జరిగింది? హ్యాకింగ్ కలకలం**

ఈ కీలక పరిణామానికి రెండు రోజుల ముందే వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ ఖాతా హ్యాకింగ్‌కు గురైనట్లు సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు ఈ అకౌంట్‌ను హ్యాక్ చేసి, కొన్ని అశ్లీల, కమ్యూనిటీ నిబంధనలకు విరుద్ధమైన ఫోటోలను పోస్ట్ చేసినట్లు సమాచారం. ఈ అభ్యంతరకరమైన కంటెంట్ కొంత సమయం పాటు పేజీలో దర్శనమివ్వడంతో నెటిజన్లు షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత సాంకేతిక బృందం అలర్ట్ అయి ఆ పోస్టులను తొలగించినట్లు తెలిసింది.

**మెటా కఠిన చర్యలు?**

సాధారణంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో కమ్యూనిటీ గైడ్‌లైన్స్ అత్యంత కఠినంగా ఉంటాయి. అశ్లీలత, హింస లేదా సమాజానికి హాని కలిగించే ఎలాంటి కంటెంట్‌నైనా మెటా సంస్థ సహించదు. వైసీపీ అకౌంట్‌లో హ్యాకర్లు పోస్ట్ చేసిన అభ్యంతరకర కంటెంట్‌ను మెటా అల్గారిథమ్స్ గుర్తించి ఉండవచ్చు. లేదా వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున రిపోర్టులు వెళ్లడం వల్ల భద్రతా కారణాల దృష్ట్యా ఈ అకౌంట్‌ను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టడం లేదా రీజినల్‌గా భారత్‌లో బ్లాక్ చేయడం జరిగి ఉండవచ్చని ఐటీ నిపుణులు భావిస్తున్నారు.

**పార్టీ నుంచి రాని అధికారిక ప్రకటన**

ఈ మొత్తం వ్యవహారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ఈ అకౌంట్ నిజంగానే హ్యాకింగ్‌కు గురైందా? సాంకేతిక లోపాలు లేదా రికవరీ ప్రాసెస్‌లో భాగంగానే అకౌంట్ కనిపించకుండా పోయిందా? అనే ప్రశ్నలకు పార్టీ ఐటీ వింగ్ లేదా ముఖ్య నేతల నుంచి స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు మెటా సంస్థ కూడా ఈ బ్లాకింగ్‌పై ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.

**భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు**

ఒక ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్న అధికారిక ఖాతానే సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేయడం ఐటీ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనతో డిజిటల్ భద్రత, టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ వంటి రక్షణ వలయాల ప్రాధాన్యతపై మళ్లీ చర్చ మొదలైంది. ప్రస్తుతం వైసీపీ శ్రేణులు, సోషల్ మీడియా ప్రతినిధులు ఈ ఖాతా పునరుద్ధరణ ఎప్పుడు జరుగుతుందా అని పార్టీ అధికారిక ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తుని చిన్నారి కేసు మిస్టరీ.. ఆ 15 నిమిషాల్లో ఏం జరిగింది?



**హైదరాబాద్ పెన్ పవర్:** కాకినాడ జిల్లా తునికి సమీపంలోని సీహెచ్ అగ్రహారం గ్రామంలో అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. పాప అదృశ్యమై వారం గడుస్తున్నా, ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో కేసు మిస్టరీగా మారింది. అయితే ఇంటి నుంచి వెళ్లిన పాపను ఓ గ్రామస్థుడు చూడటం, ఆ సమయంలో కుక్క అడ్డుపడటంతో పాపను రక్షించలేకపోయాడని అంటున్నారు. గ్రామంలో మరికొందరి సాయంతో అతడు పాపను చూసిన ప్రదేశానికి వచ్చే సరికి అక్కడ జ్ఞానేశ్వరి లేదని చెబుతున్నారు. పాపను అతడు చూసి తిరిగి వచ్చే సరికి సుమారు 15 నిమిషాల సమయం పట్టిందని అంటున్నారు. ఈ మధ్యలోనే పాప అదృశ్యమైందని అంటున్నారు. దీంతో ఆ పది హేను నిమిషాల్లో ఏం జరిగిందో తెలుసుకునే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 6న ఉదయం 11:50 గంటల ప్రాంతంలో చిన్నారి తండ్రి పొలం నుంచి ఇంటికి వచ్చాడు. పాపను భార్యకు అప్పగించి, ఆయన తిరిగి పొలానికి వెళ్ళిపోయాడు. ఆ సమయంలో తల్లి వేరే చిన్న పాపను చూసుకోవడంలో నిమగ్నమవడంతో, జ్ఞానేశ్వరి అటుగా వెళ్లిన విషయాన్ని గమనించలేకపోయింది. ఇదే క్రమంలో తండ్రి వెళ్లిన మార్గానికి దగ్గర్లో ఒంటరిగా ఉన్న పాపను ఓ గ్రామస్థుడు గమనించాడు. ఎండలో ఒంటరిగా ఉన్న చిన్నారిని రక్షించి, సురక్షితంగా ఇంటికి చేర్చాలనే ఉద్దేశంతో ఆయన పాప దగ్గరకు వెళ్లాడు. అయితే, అక్కడ ఉన్న ఒక కుక్క ఆయనను కరవబోవడంతో, భయపడి ఆయన వెనక్కి తగ్గి ఊర్లోకి వెళ్లిపోయాడు.

**ఆ 15 నిమిషాల్లో ఏమైంది?**

ఊర్లోకి వెళ్లిన ఆ గ్రామస్థుడు జరిగిన విషయాన్ని మిగిలిన వారికి చెప్పి, కొంత సమయం తర్వాత మరికొందరితో కలిసి తిరిగి పాప ఉన్న చోటుకి వచ్చాడు. కానీ, అంతలోనే అక్కడ పాప కనిపించలేదు. మధ్యాహ్నం 12:00 గంటల నుండి 12:15 గంటల మధ్య, అంటే కేవలం 15 నిమిషాల వ్యవధిలోనే పాప మిస్సయింది. వెంటనే గ్రామస్థులంతా కలిసి చుట్టుపక్కల ఎంత వెతికినా చిన్నారి ఆచూకీ దొరకలేదు.

**దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు**

చిన్నారి అదృశ్యంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆ 15 నిమిషాల వ్యవధిలో అసలేం జరిగింది? పాప దారి తప్పి ఎటైనా వెళ్లిందా? లేక ఎవరైనా కిడ్నాప్ చేశారా? అనే కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న బావులు, పొలాల గట్లు పరిశీలిస్తున్నారు. సీసీటీవీ విజువల్స్ ఆధారంగా విచారణ జరుపుతున్నారు. కళ్లెదుటే ఉన్న చిన్నారి అంతలోనే మాయమవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. పాపకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# 130 అడుగుల ఎత్తు నుండి 21 ఏళ్ల అమ్మాయి దుర్మరణం.. వంతెన పై నుంచీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** అడ్వెంచర్ స్పోర్ట్స్ అంటేనే ప్రాణాలతో చెలగాటం అని చెప్పాలి. సరైన భద్రతా ప్రమాణాలు తీసుకోకపోతే అవి ఎంత ప్రమాదకరంగా మారుతాయో తెలిపే ఒక అత్యంత దారుణమైన ఘటన బ్రెజిల్‌లో జరిగింది. బంజీ జంప్ (రోప్ జంప్) చేయడానికి సిద్ధమైన 21 ఏళ్ల యువతిని, నిర్వాహకులు కనీసం సేఫ్టీ రోప్ కట్టకుండానే వంతెన పైనుంచి కిందకు తోసేశారు. దాంతో ఆమె 130 అడుగుల ఎత్తు నుంచి నేరుగా కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ షాకింగ్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆ వివరాలు ఇలా వున్నాయి..

**నిర్వాహకుల ఘోర నిర్లక్ష్యం:**

బ్రెజిల్‌లోని లైమీరా నగరంలో ఉన్న ఒక బ్రిడ్జ్ వద్ద మరియా ఎదువార్డా అనే యువతి బంజీ జంప్ చేయడానికి వెళ్ళింది. ఆమె ఫిజికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసిన స్పోర్ట్స్ లవర్. అయితే, జంప్ చేయించే క్రమంలో అక్కడి సిబ్బంది దారుణమైన పొరపాటు చేశారు. ఆమె శరీరానికి ప్రధానమైన సేఫ్టీ తాడును సరిగ్గా అమర్చకుండానే, ప్లాట్‌ఫారమ్ నుంచి వదిలేశారు.

**గాల్లోంచి చూస్తుండగానే దారుణం:**

ఆమె వంతెన పైనుంచి దూకిన మరుక్షణమే అక్కడున్న వాళ్లకు అసలు విషయం అర్థమైంది. తాడు కిందనే ఊడిపోయి ఉండటాన్ని గమనించిన కొందరు "అయ్యో తాడు.. తాడు కట్టలేదు!" అని గట్టిగా అరిచారు. కానీ అప్పటికే జరగకూడని నష్టం జరిగిపోయింది. సుమారు 40 మీటర్ల (130 అడుగులు) ఎత్తు నుంచి ఆమె అత్యంత వేగంగా కింద పడిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ ఫైటర్లు, డాక్టర్లు అక్కడికి చేరుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది.

**అడవిలోకి పారిపోయిన కేటుగాళ్లు:**

ఈ ఘోర ప్రమాదాన్ని చూసి భయపడిపోయిన ఈవెంట్ ఆర్గనైజర్లు బాధితురాలిని కాపాడటం మానేసి, అక్కడి నుంచి సమీపంలోని అడవిలోకి పారిపోయారు. అయితే మిలిటరీ పోలీసులు హెలికాప్టర్ సహాయంతో రంగంలోకి దిగి గాలించి, వారిని పట్టుకున్నారు. ఇక ఈ ఘోర నిర్లక్ష్యానికి కారణమైన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

**అడ్వెంచర్ ఆటలపై పెరిగిపోతున్న ఆందోళన:**

ఈ హృదయ విదారక ఘటన ప్రపంచవ్యాప్తంగా అడ్వెంచర్ స్పోర్ట్స్ నిర్వహణపై పెద్ద చర్చకు దారితీసింది. కేవలం డబ్బుల కోసం ఎలాంటి అనుమతులు, కనీస భద్రతా ప్రమాణాలు లేకుండా ఇలాంటి ప్రమాదకరమైన ఆటలను నిర్వహించడం వల్లే ఇలాంటి ప్రాణాలు పోతున్నాయని జనాలు మండిపడుతున్నారు. ఇక సరదా కోసం చేసే ఇలాంటి సాహసాలు ఒక్కోసారి జీవితాన్నే ముగించేస్తాయి. నిర్వాహకుల చిన్న పొరపాటు ఒక యువతి ప్రాణాన్ని బలితీసుకుంది. అందుకే ఇలాంటి అడ్వెంచర్ గేమ్స్ ఆడేటప్పుడు కేవలం థ్రిల్ కోసం కాకుండా, అక్కడ సేఫ్టీ ప్రికాషన్స్ ఎలా ఉన్నాయో ఒకటికి రెండుసార్లు చూసుకోవడం ప్రాణాలకే రక్షణ.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# విజయ్ ప్రభుత్వం... 'బీజేపీకి జిరాక్స్': స్టాలిన్ హాట్ కామెంట్స్



తమిళనాడులో ఏర్పడిన నటుడు విజయ్ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షం డీఎంకే అధినేత, మాజీ సీఎం ఎంకే స్టాలిన్ సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి జిరాక్స్ కాపీ మాదిరిగా విజయ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించా రు. తమ డీఎంకే ఎమ్మెల్యేల కోసం తెరచాటు బేరాలుసాగిస్తున్నారని.. ఇది అ నైతిక చర్య అని వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్య లు కేవలం కేంద్రంలోని బీజేపీకి మాత్రమే పరిమితమని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఇవే పనులు ఇక్కడ విజయ్ కూడా చేస్తు న్నారని దుయ్యబట్టారు.

ఇదేసమయంలో మరో ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే నుంచి నలుగురు ఎమ్మెల్యేలను విజయ్ తనవైపు తిప్పుకొన్నారని స్టాలిన్ తెలిపారు. వారికి ఎలాంటి ఆశలు చూపించారని.. మంత్రి పదవులు ఇస్తామని ఆశపెట్టారా? అని నిలదీశారు. ప్రజలు ఇచ్చిన గౌరవ ప్రదమైన మెజారిటీతోనే ప్రభుత్వాన్ని ఐదేళ్లూ కొనసాగించవచ్చని.. కానీ, ఇలా బీజేపీ మాదిరిగా విజయ్ వ్యవహరిస్తే.. ప్రజలే అసహ్యించుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రజల తీర్పును తాము గౌరవించామని.. అందుకే.. మెజారిటీ ఉన్నా లేకు న్నా.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్‌కు తమ కూటమిలోని పార్టీల మద్దతు కూడా ఇస్తామంటే ఓకే చెప్పానన్నారు. కానీ, విజయ్ మాత్రం ఫక్తు బీజేపీకి జిరాక్స్ కాపీ మాదిరిగా వ్యవహరిస్తున్నారని స్టాలిన్ దుయ్యబట్టారు. ఇక, అధికార పార్టీ టీవీకేలో ముసలం పుట్టడం ఖాయంగా కనిపిస్తోందని స్టాలిన్ వ్యాఖ్యానించారు. వైకుంఠపురంలో ఓ మహిళలపై కొందరు లైంగిక దాడికి పాల్పడ్డారని.. బాధితురాలు.. నిందితులు ఇరువురు కూడా టీవీకే పార్టీకి చెందిన వారేనని తెలిపారు. అయితే.. బాధితురాలిని ఆదుకుని నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం.. బాధితురాలిని పార్టీ నుంచి బహిష్కరించిందని.. నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. --ఇదేనా.. మహిళలకు మీరిచ్చే గౌరవం-- అని సీఎం విజయ్ ను ఉద్దేశించి స్టాలిన్ ప్రశ్నించారు.

**మనదే ప్రభుత్వం..**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా.. డీఎంకేను ప్రజలు ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నారని స్టాలిన్ వ్యాఖ్యానించడం గమనార్హం. వాస్తవానికి రాష్ట్రంలో ఎన్నికలు జరిగి.. స్టాలిన్ సర్కారు గద్దె దిగి రెండు నెలలు కూడా కాకముందే..ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. రాష్ట్రంలో మహిళలంతా తమ పక్షానే ఉన్నారని తెలిపారు. మరింతగా ప్రజలను డీఎంకే వైపు నడిపించేందుకు మహిళా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. టీవీకే ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కొనసాగాలనే తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు చెప్పారు. ప్రభుత్వాన్ని కూలదోసి.. తాము ఎప్పటికీ అధికారంలోకి రాబోమన్నారు. కానీ.. తనంతట తానే కూలిపోయే పరిస్థితి తెచ్చుకుంటున్నారని విజయ్‌పై వ్యాఖ్యానించారు.

# పాలిటిక్స్ కు 'కాక్రోచ్' లు బలి ఢిల్లీ ధర్నాతో అసలు గుట్టురట్టు..!!




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో సోషల్ మీడియా వేదికగా పుట్టుకొచ్చిన వ్యంగ్య రాజకీయ ఉద్యమం 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ). ప్రారంభంలో వ్యవస్థలోని లోపాలను ప్రశ్నిస్తూ నెటిజన్లను ఆకట్టుకున్న ఈ ఉద్యమం.. మెల్లమెల్లగా పూర్తి రాజకీయ రంగు పులుముకుంటోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ప్రతిపక్షాల అజెండాను భుజాన వేసుకుని నడుస్తున్నట్లు కనిపిస్తున్న సీజేపీ క్యాంపెయిన్ల వెనుక అసలు ఉద్దేశాలపై నెట్టింట ఆసక్తికర చర్చ జరుగుతోంది.ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వంటి ప్రతిపక్షాల పరోక్ష మద్దతుతో, అభిజిత్ దీప్కే లాంటి సోషల్ మీడియా యాక్టివిస్టులు ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో తప్పులను ఎండగట్టడం కంటే.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడమే ఏకైక పరిష్కారం అన్నట్లుగా సీజేపీ చేస్తున్న డిమాండ్లు పూర్తి రాజకీయ ప్రయోజనాల కోసమేననే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. అసలు సమస్యను పక్కనబెట్టి, కేవలం ఒక వ్యక్తిని టార్గెట్ చేస్తూ 'కాక్రోచ్' పాలిటిక్స్ చేస్తున్నారా? అంటూ ప్రశ్నిస్తున్నారు.

నిజానికి సగటు విద్యావంతుడికి వచ్చే ప్రశ్న ఒక్కటే.. కేవలం ఒక మంత్రి రాజీనామా చేస్తే దశాబ్దాలుగా విద్యా వ్యవస్థలో పేరుకుపోయిన లోపాలు, అడ్మినిస్ట్రేటివ్ లొసుగులు రాత్రికి రాత్రే మారిపోతాయా? దీనికి ఈ సోషల్ మీడియా గ్రూపులు సమర్థన ఇస్తూ.. ఎక్కడో ఒకచోట ప్రక్షాళన మొదలుకావాలి కాబట్టి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రిని టార్గెట్ చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, సమస్య మూలాలను చర్చించకుండా కేవలం విమర్శల కోసమే విమర్శలు చేస్తుండడంతో, ఈ 'కాక్రోచ్' బ్యాచ్ పట్ల రావాల్సిన విశ్వసనీయత పూర్తిగా తగ్గిపోతోందని అంటున్నారు.

మరోవైపు, కేంద్ర ప్రభుత్వంలో త్వరలోనే జరగబోయే మంత్రివర్గ ప్రక్షాళనపై ఢిల్లీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. పనితీరు ప్రాతిపదికగా ప్రధాని నరేంద్ర మోదీ తీసుకోబోయే పాలనా సంస్కరణల్లో భాగంగా.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించడమో, లేదా మరో శాఖకు మార్చడమో దాదాపు ఖాయమని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ప్రధాని మోదీ తన నిర్ణయాల ప్రకారం కేంద్ర విద్యాశాఖలో మార్పులు చేపడితే ఆ తర్వాత కేవలం ప్రధాన్ రాజీనామా అజెండాతోనే పాలిటిక్స్ నడిపిన ఈ ఆన్‌లైన్ కాక్రోచ్‌లు ఏం చేస్తారు? అనేది పెద్ద ప్రశ్న అంటున్నారు.

అసలు సమస్యల పరిష్కారం కోసం కాకుండా, కేవలం ఒక వ్యక్తిగత టార్గెట్‌తో నడిచే నెగెటివ్ క్యాంపెయిన్‌లు ఎక్కువ కాలం నిలబడలేవని ఈ పరిణామాలు నిరూపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ మంత్రివర్గ మార్పుల తర్వాత కూడా వ్యవస్థలోని లోపాలపై నిర్మాణాత్మక సూచనలు చేయకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసం మరో కొత్త నినాదాన్ని ఎత్తుకుంటే గనుక సామాన్య ప్రజల్లో వీరి పట్ల ఉన్న కొద్దిపాటి నమ్మకం కూడా పూర్తిగా కనుమరుగవడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

# ఆయిల్ 90 డాలర్లున్నా ఏం పర్వాలేదు... ఆర్థిక వ్యవస్థ తట్టుకోగలదు: అవెండస్ వెల్త్ రిపోర్ట్




న్యూఢిల్లీ: క్రూడాయిల్ ధరలు 90 డాలర్ల దగ్గర మరికొన్ని నెలల పాటు ఉన్నా, భారత ఆర్థిక వ్యవస్థ తట్టుకోగలదని ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ అవెండస్ వెల్త్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. అయితే, చమురు ధరలు స్థిరంగా ఆ స్థాయిని దాటి పెరిగితే మాత్రం దేశ జీడీపీ వృద్ధి, ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించింది.

**భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లు..**

హార్మూజ్ జలసంధిపై ఆధారపడటం: భారతదేశం తన ముడి చమురు దిగుమతుల్లో 47శాతం, ఎల్‌పీజీలో 61శాతం, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో 29శాతం వాటాను హార్మూజ్ జల సంధి మార్గం గుండానే పొందుతోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఈ మార్గానికి అంతరాయం కలిగితే భారత్‌కు చమురు కొరత ఏర్పడుతుంది.


కరెంట్ అకౌంట్ లోటు: చమురు ధరలు ప్రతి 10 డాలర్లు పెరిగినప్పుడల్లా, భారతదేశ కరెంట్ అకౌంట్ లోటు దాదాపు 18 బిలియన్ డాలర్లు (రూ. 1.73 లక్షల కోట్లు) పెరుగుతుంది. ఇది దేశ జీడీపీలో 0.41 శాతానికి సమానం.

జీడీపీ వృద్ధిపై ప్రభావం: బ్రెంట్ క్రూడ్ ధర ప్రతి 10 డాలర్లు పెరిగితే, అది భారత జీడీపీ వృద్ధి రేటును 30 నుంచి 35 బేసిస్ పాయింట్ల (0.30శాతం --- 0.35శాతం) మేర దెబ్బతీస్తుంది. చమురు ధరలు ఎక్కువ కాలం పాటు గరిష్ట స్థాయిల్లో కొనసాగితే, రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ నిర్దేశించిన పరిమితిని దాటిపోయే ప్రమాదం ఉంది.

**ప్లస్ పాయింట్స్..**

అవెండస్ రిపోర్ట్ ప్రకారం, ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ స్ట్రాంగ్‌గా ఉంది. దేశ బ్యాంకింగ్ సెక్టార్‌లో రూ. 5.1 లక్షల కోట్ల లిక్విడిటీ (మిగులు నిధులు) అందుబాటులో ఉండటం, 11 నెలల దిగుమతులకు సరిపడా ఫారెక్స్ ఉండటం కలిసొస్తుంది. కార్పొరేట్ కంపెనీల బ్యాలెన్స్ షీట్లు కూడా బలంగా ఉన్నాయి.

# వైద్యులను హేళన చేస్తే తాట తీస్తాం!



ఎంటర్‌టైన్‌మెంట్.. రియాలిటీ షోలు .. టాక్ షోల వేదికగా సెలబ్రిటీలు చేసే కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదాలకు దారి తీస్తున్న సంగతి తెలిసిందే. వినోదం పేరుతో పరిధులు దాటి మాట్లాడటం, తోటి వ్యక్తులను .. వృత్తులను తక్కువ చేసి చూపించడం వంటి ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రణిత్ మోరే షోలో సెజల్ పవార్ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో సంచలనం రేపుతున్నాయి. దీంతో ఈ వ్యాఖ్యలను ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐమ్సా) జాతీయ అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. మెడికల్ రంగానికి.. వైద్య విద్యార్థులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంది. ఎంతో కష్టపడి, అహర్నిశలు శ్రమిస్తూ ప్రజారోగ్యం కోసం పాటుపడే వైద్యులను .. వైద్య విద్యార్థుల శ్రమను హేళన చేసే విధంగా బహిరంగ వేదికలపై మాట్లాడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని ఐమ్సా స్పష్టం చేసింది.

ప్రణిత్ మోరే షోలో వ్యక్తమైన ఆయా వ్యాఖ్యలు వైద్య సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని.. అందుకే ఈ విషయంలో తాము జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని అసోసియేషన్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ వివాదంపై ఐమ్సా అధ్యక్షుడు గట్టి వార్నింగ్ ఇచ్చారు. -సెజల్ పవార్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించదగినవి. వినోద కార్యక్రమాల్లో మాట్లాడేటప్పుడు కనీస బాధ్యత, విచక్షణ ఉండాలని హితవు పలికారు. రేటింగులు, వ్యూస్ , చప్పట్ల కోసం పవిత్రమైన వృత్తిని అందులోని వ్యక్తులను తక్కువ చేసి మాట్లాడటం ఫ్యాషన్‌గా మారిపోయిందని దీనిపై తక్షణమే సదరు వ్యక్తులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.భవిష్యత్ లో ఇలాంటివి మళ్లీ రిపీట్ అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

ఇటీవలి కాలంలో డిజిటల్ - ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లపై కంటెంట్ క్రియేటర్లు, సెలబ్రిటీలు పాపులారిటీ కోసం వివాదాస్పద అంశాలను ఎంచుకోవడం కామన్ అయిపోయింది. అయితే భావప్రకటన స్వేచ్ఛ అనేది ఇతరుల హక్కులను, గౌరవాన్ని భంగపరిచేలా ఉండకూడదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రింబవళ్లు శ్రమించే వైద్య విద్యార్థుల మానసిక స్థితిని, వారి సామాజిక బాధ్యతను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల సమాజంలో తప్పుడు సంకేతం వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో కంటెంట్ క్రియేషన్ .. షోల నిర్వహణపై స్వయం నియంత్రణ ఉండాలనే డిమాండ్లు మళ్లీ తెరపైకి వస్తున్నాయి. స్క్రిప్ట్ రాసేటప్పుడు ..మాట్లాడేటప్పుడు ఏయే అంశాలు వివాదాస్పదంగా మారుతాయి? ఎవరి మనోభావాలు దెబ్బతింటాయి? అనే విషయాలపై షో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా అత్యవసర సేవలు అందించే మెడికల్, పోలీస్ వంటి రంగాలపై హేళన పూర్వక వ్యాఖ్యలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. వినోదం అనేది ఎవరినీ బాధించేలా ఉండకూడదు. ప్రణిత్ మోరే షో ఉదంతం తో ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి ..నిత్యావసర సేవా రంగాలకు మధ్య ఉండాల్సిన పరస్పర గౌరవ రేఖ మరోసారి చర్చకు వచ్చింది. ఐమ్సా లాంటి పెద్ద సంస్థలు ఈ విషయంపై గళం విప్పడం వల్ల భవిష్యత్తులోనైనా? సెలబ్రిటీలు మాటల విషయంలో జాగ్రత్త వహిస్తారని ఆశించొచ్చు.

# అమెరికాతో డీల్.. లోపల అట్టుడుకుతున్న ఇరాన్, ఇజ్రాయెల్.. రోడ్డెక్కిన ప్రజలు



మధ్యప్రాచ్య ప్రాంతంలో మరోసారి రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అమెరికా ప్రతిపాదించిన శాంతి ఒప్పందం కు ఇరాన్ అంగీకరించిందన్న వార్తలు వెలువడడంతో ఆ దేశంలో భారీ స్థాయిలో నిరసనలు చెలరేగాయి. వేలాది మంది ప్రజలు రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లో రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. ఈ ఒప్పందం ఇరాన్ జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమని, అమెరికా ఒత్తిడికి ప్రభుత్వం తలొగ్గిందని నిరసనకారులు ఆరోపిస్తున్నారు.

ప్రత్యేకంగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీపై ప్రజల ఆగ్రహం వ్యక్తమవుతోంది. అమెరికాతో జరిగిన చర్చల్లో ఆయన ఇరాన్ ప్రయోజనాలను కాపాడలేకపోయారని వెంటనే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో "అమెరికాకు తలొగ్గిన నాయకత్వం వద్దు", "జాతీయ గౌరవాన్ని అమ్మొద్దు" వంటి నినాదాలు మార్మోగుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు, హ్యాష్‌ట్యాగ్‌లు వైరల్ అవుతున్నాయి.ఇక ప్రతిపాదిత డ్రాఫ్ట్ అగ్రిమెంట్‌లో ఉన్న కొన్ని నిబంధనలు ఇరాన్ అణు కార్యక్రమం, భద్రతా విధానాలపై ప్రభావం చూపే అవకాశం ఉందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఈ ఒప్పందంపై పూర్తిస్థాయి వివరాలు వెల్లడించకపోవడంతో అనుమానాలు మరింత పెరిగాయి. డ్రాఫ్ట్ ఒప్పందానికి అధికారికంగా అంగీకరిస్తే దేశవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నిరసనకారులు హెచ్చరిస్తున్నారు.ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ పీస్ డీల్‌ను వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌లోనూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌తో ఎలాంటి ఒప్పందమైనా తమ దేశ భద్రతకు ముప్పు కలిగించే అవకాశముందని ఇజ్రాయెల్‌లోని పలు రాజకీయ, సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా ఇరాన్‌కు ఎక్కువ రాయితీలు ఇస్తోందని, ఇది ప్రాంతీయ భద్రతా సమీకరణాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని వారు అంటున్నారు.ఇరాన్, ఇజ్రాయెల్ వంటి పరస్పర విరోధ దేశాల్లో ఒకే ఒప్పందంపై నిరసనలు చెలరేగడం అంతర్జాతీయ రాజకీయాల్లో అరుదైన పరిణామంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఒకవైపు

అమెరికా మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు ప్రయత్నిస్తుండగా మరోవైపు ఈ ఒప్పందం రెండు దేశాల్లోనూ వ్యతిరేకతను ఎదుర్కొనడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది.ప్రస్తుతం ఈ పీస్ డీల్‌పై అధికారిక ప్రకటనలు, చర్చలు కొనసాగుతుండగా మధ్యప్రాచ్య దేశాలు, ప్రపంచ శక్తులు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ ఒప్పందం అమలుకు వస్తుందా? లేక ప్రజా వ్యతిరేకత కారణంగా నిలిచిపోతుందా? అన్నది అంతర్జాతీయ వేదికపై ఆసక్తికర చర్చగా మారింది.

# టాక్స్ కట్టే బాధలు లేని ఏకైక భారతీయ రాష్ట్రం.. కానీ ట్విస్ట్ ఏంటంటే..

**చాలా మంది పన్ను కట్టే వాళ్ళు వాళ్ళ కష్టార్జితంలో కొంత ప్రభుత్వానికి కట్టకుండా, మొత్తం డబ్బును వాళ్ళ దగ్గరనే ఉంచుకోవాలని అనుకుంటారు. భారతదేశంలో అలాంటి ఒక రాష్ట్రం ఉంది, అదే సిక్కిం . అయితే, ఈ పన్ను మినహాయింపు వెనుక ఒక పెద్ద ట్విస్ట్ ఉంది. సిక్కిం రాష్ట్రానికి ఆదాయపు పన్ను ఎందుకు లేదు.. అక్కడికి వేరే రాష్ట్రాల వాళ్లు వలస వెళ్తే పన్ను కట్టకుండా తప్పించుకోవచ్చా ? ఈ విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...**




### 1975లో జరిగిన ఒక చారిత్రాత్మక ఒప్పందం

ఇదంతా 1975లో సిక్కిం అధికారికంగా భారతదేశంలో 22వ రాష్ట్రంగా మారినప్పటి నుండి మొదలవుతుంది. భారతదేశంలో కలవకముందు, సిక్కిం అనేది 'చోగ్యాల్' రాజవంశం పాలనలో ఒక స్వతంత్ర రాజ్యంగా ఉండేది. అప్పట్లో వారికి సొంత చట్టాలు, సొంత పన్నుల విధానం ఉండేవి. భారతదేశ ఆదాయపు పన్ను చట్టాలు వారికి వర్తించేవి కావు.

సిక్కిం భారతదేశంలో విలీనమైనప్పుడు, వారి పాత చట్టాలను, హక్కులను కాపాడతామని భారత ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకుంది. దీనికి మద్దతుగా భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 371(ఫ్) ని చేర్చారు. ఆ నిబంధన ప్రకారమే ఆదాయపు పన్ను చట్టంలో సెక్షన్ 10(26AAA)ని తీసుకొచ్చారు.

### అసలు చట్టం ఏం చెబుతోంది?

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10(26AAA) ప్రకారం.. అర్హులైన సిక్కిం పౌరులు ఆ రాష్ట్రంలో సంపాదించే ఆదాయంపై ఎలాంటి ఇన్‌కమ్ టాక్స్ (Income Tax) కట్టాల్సిన అవసరం లేదు. కేవలం జీతాలు, వ్యాపారాల పైనే కాకుండా.. వారికి వచ్చే డివిడెండ్లు, షేర్లు/సెక్యూరిటీలపై వచ్చే వడ్డీలకు కూడా ఈ పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ఈ ఒక్క ప్రత్యేక చట్టం వల్లే సిక్కిం భారతదేశంలోని మిగతా అన్ని రాష్ట్రాల కంటే భిన్నంగా నిలుస్తుంది.

### ఈ పన్ను మినహాయింపు ఎవరికి

ఇక్కడే అసలైన ట్విస్ట్ ఉంది. సిక్కింలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ పన్ను మినహాయింపు వర్తించదు. చట్టం ప్రకారం ఎవరైతే అసలైన సిక్కిమీస్ పౌరులు అవుతారో, వారికి మాత్రమే ఈ సౌకర్యం ఉంటుంది. అంటే.. ఏప్రిల్ 26, 1975 కంటే ముందే సిక్కిం పౌరుల రిజిస్టర్‌లో పేర్లు నమోదైన వారు, వారి వారసులకు మాత్రమే ఈ పన్ను మినహాయింపు లభిస్తుంది.

### ఒకవేళ సిక్కింకు వలస వెళ్తే ఏమవుతుంది

చాలా మందికి ఉండే అతిపెద్ద డౌట్ ఇది. సిక్కింలో పన్నులు ఉండవు కాబట్టి.. ఢిల్లీకి చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీరో, ముంబైకి చెందిన ఒక బ్యాంకరో లేదా హైదరాబాద్‌కు చెందిన ఒక ఉద్యోగో అక్కడికి మారిపోతే పన్నులు కట్టక్కర్లేదని అనుకుంటారు. కానీ అది తప్పు! మీరు సిక్కింలో ఇల్లు కొన్నా, అక్కడే ఉద్యోగం చేస్తూ సంవత్సరాలుగా జీవిస్తున్నా.. మీకు దానంతట అదే పన్ను మినహాయింపు రాదు. ఎందుకంటే మీరు చట్టప్రకారం అసలైన సిక్కిమీస్ పౌరులు కాదు. కాబట్టి మీరు భారతదేశంలోని సాధారణ నిబంధనల ప్రకారమే ఆదాయపు పన్ను కడుతూనే ఉండాలి.

### ఈ మినహాయింపు సిక్కిం ప్రజలకు ఎందుకు

ఈ ప్రత్యేక హోదా వల్ల స్థానిక సిక్కిం ప్రజల చేతుల్లో ఎక్కువ డబ్బులు మిగులుతాయి. దీనివల్ల వారు స్థానికంగా వ్యాపారాలు పెట్టుకోవడానికి, ఖర్చులు చేయడానికి వీలవుతుంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఎంతో సహాయపడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా, భారతదేశంలో సిక్కిం విలీనమైనప్పుడు చేసుకున్న ఒప్పందానికి

ఇది ఒక గౌరవ సూచికగా నిలుస్తుంది.

సిక్కిం భారతదేశంలో ఆదాయపు పన్ను లేని ఏకైక రాష్ట్రం అయిన, ఆ ప్రయోజనం కేవలం అక్కడి స్థానిక పౌరులకు మాత్రమే పరిమితం చేసింది. కాబట్టి, వేరే రాష్ట్రాల వాళ్లు అక్కడి ప్రాంతాలకి వెళ్తే ఆదాయపు పన్ను నుండి మాత్రం విముక్తి పొందలేరు!

# నో లైసెన్స్..నో ఆర్‌టీఓ ! ఈ ఎలక్ట్రిక్ స్కూటర్లు కొంటే లాభాలే లాభాలు!

మన దేశంలో డ్రైవింగ్ లైసెన్స్, ఆర్టీఓ రిజిస్ట్రేషన్ అవసరం లేని ఎలక్ట్రిక్ స్కూటర్ల వాడకం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రభుత్వం ఇలాంటి తక్కువ స్పీడ్ వాహనాల కోసం నియమాలను చాలా సులభం చేసింది. దీనివల్ల ఎలాంటి లైసెన్స్ టెస్టులు లేకుండా, ఆర్టీఓ ఆఫీసుల చుట్టూ తిరగకుండా, ఇన్సూరెన్స్ ఖర్చులు లేకుండానే మీరు హ్యాపీగా ప్రయాణించవచ్చు. అసలు ఆర్టీఓ అవసరం లేని ఎలక్ట్రిక్ స్కూటర్లు అంటే ఏమిటి.. వీటివల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయి.. ఇవి ఎవరికి బాగా ఉపయోగపడతాయి చూద్దామా...



### ఏ స్కూటర్లకు ఆర్టీఓ రూల్స్ వర్తించవు

కేంద్ర మోటారు వాహనాల చట్టం ప్రకారం.. ఏ ఎలక్ట్రిక్ స్కూటర్ అయితే గరిష్టంగా గంటకు 25 కిలోమీటర్ల స్పీడ్ మాత్రమే వెళుతుందో, దాని మోటార్ కెపాసిటీ 250 వాట్స్ లేదా అంతకంటే తక్కువ ఉంటుందో, దానికి ఆర్టీఓ పర్మిషన్ అవసరం లేదు. ఈ స్కూటర్లను తయారు చేసేటప్పుడే కంపెనీలు వాటి వేగాన్ని 25 కి.మీ దాటకుండా లాక్ చేస్తాయి. మీరు ఎంత ఆక్సిలరేటర్ ఇచ్చినా అవి అంతకంటే స్పీడ్ వెళ్లవు. ఒకవేళ స్కూటర్ వేగం గానీ, మోటార్ పవర్ గానీ దీనికంటే ఎక్కువగా ఉంటే.. దానికి ఖచ్చితంగా పెట్రోల్ బండిలాగే నంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్, లైసెన్స్ అవసరమవుతాయి.

### RTO-అవసరం లేని స్కూటర్ వల్ల ప్రయోజనాలు

సాధారణ వాహనాలతో పోలిస్తే ఆర్టీఓ అవసరం లేని ఎలక్ట్రిక్ స్కూటర్ కొనడం వల్ల చాలా ఖర్చులు కలిసివస్తాయి. లైసెన్స్ అవసరం లేదు.. డ్రైవింగ్ లైసెన్స్ కోసం టెస్టు రాయాల్సిన పని లేదు, ఎటువంటి ఫీజులు కట్టక్కర్లేదు ఇంకా రిజిస్ట్రేషన్ ఫీజు ఉండదు కాబట్టి ఆర్టీఓ ఆఫీసులో నంబర్ ప్లేట్ కోసం పెట్టే రూ. 1,500 నుండి రూ. 3,000 ఖర్చు తప్పుతుంది.

చాలా రాష్ట్రాల్లో ఇలాంటి చిన్న ఈవీ (EV) బండ్లపై ఎలాంటి రోడ్డు ట్యాక్స్ ఉండదు. ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాల్సిన రూల్ వీటికి వర్తించదు. షోరూమ్‌లో దీని ఎక్స్-షోరూమ్ ధర, ఆన్-రోడ్ ధర దాదాపు ఒకేలా ఉంటాయి, ఎలాంటి అదనపు చార్జీలు ఉండవు.

### ఈ స్కూటర్లు ఎవరికి బాగా ఉపయోగపడతాయంటే

ఈ తక్కువ స్పీడ్ స్కూటర్లు సిటీ నగరాల్లో, ఊర్లలో చిన్న చిన్న అవసరాలకు తిరగడానికి పర్ఫెక్ట్ ఛాయిస్. ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలు లేదా కోచింగ్ సెంటర్లకు వెళ్లే 16 ఏళ్లు పైబడిన విద్యార్థులు, టీనేజర్లకు ఇది చాలా సేఫ్. వయసు పైబడిన సీనియర్ సిటిజన్లు ఎలాంటి శ్రమ లేకుండా, తక్కువ వేగంతో ప్రశాంతంగా ప్రయాణించవచ్చు. ఇంటి చుట్టుపక్కల 4 నుండి 10 కిలోమీటర్ల పరిధిలో కూరగాయలు, కిరాణా సామాన్లు తేవడానికి మహిళలకు బాగా హెల్ప్ అవుతాయి. అంతేకాకుండా తక్కువ దూరంలో డెలివరీలు చేసే డెలివరీ బాయ్స్ కి ఖర్చులు మిగులుతాయి. ఇప్పటివరకు ఎలాంటి టూ-వీలర్ నడపని కొత్తగా నేర్చుకునేవారు, లైసెన్స్ లేని వారు ఈజీగా డ్రైవింగ్ నేర్చుకోవచ్చు.

పెరుగుతున్న పెట్రోల్ ధరల నుండి రిలీఫ్ పొందడానికి, ప్రశాంతంగా ప్రయాణించడానికి ఆర్టీఓ అవసరం లేని ఎలక్ట్రిక్ స్కూటర్లు ఒక అద్భుతమైన మార్గం. ఇంట్లోనే ప్లగ్ పెట్టి చార్జింగ్ చేసుకుంటూ, ప్రతిరోజూ పెట్రోల్ డబ్బును ఆదా చేసుకోవడానికి ఇవి ఎంతగానో తోడ్పడతాయి.

# గూగుల్‌లో మీరు ఎప్పటికీ వెతకకూడని 5 విషయాలు ఇవే.. ఎందుకో తెలుసా !

ఈ రోజుల్లో గూగుల్ మన జీవితంలో ఒక భాగం అయిపోయింది. చిన్న పిల్లల నుండి పెద్దవాళ్ల వరకు అందరూ ఏదైనా సమాచారం, వస్తువులు లేదా సలహాల కోసం గూగుల్‌లో వెతుకుతుంటారు. అడిగిన వెంటనే సమాధానం దొరుకుతుంది కాబట్టి మనం దీనిపై ఎక్కువగా ఆధారపడతాం. కానీ, గూగుల్‌లో అన్ని విషయాలను వెతకడం సేఫ్ కాదు. కొన్నిటిని వెతకడం వల్ల మీరు మోసాల్లో చిక్కుపోవచ్చు, మీ వ్యక్తిగత సమాచారం దొంగిలించవచ్చు లేదా మీరు సైబర్ నేరగాళ్ల వలలో పడొచ్చు. కాబట్టి, గూగుల్‌లో ఎప్పటికీ వెతకకూడని 5 ముఖ్యమైన విషయాలు ఇక్కడ ఉన్నాయి:




### 1. కస్టమర్ కేర్ నంబర్లు

చాలామంది ఏదైనా సమస్య వస్తే వెంటనే గూగుల్‌లో బ్యాంక్ కస్టమర్ కేర్ నంబర్ లేదా ఆన్ లైన్ హెల్ప్‌లైన్ నంబర్ అని వెతుకుతుంటారు. మోసగాళ్లు ఇలాంటి నంబర్ల కోసం నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి, గూగుల్‌లో కనిపించేలా చేస్తారు. మీరు ఆ నంబర్లకు ఫోన్ చేస్తే, కంపెనీ వాళ్లమని నమ్మించి మీ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు అడిగి డబ్బులు గుంజేస్తారు. అందుకే ఏదైనా ఫోన్ నంబర్ కావాలంటే, డైరెక్ట్ అఫీషియల్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లో మాత్రమే తీసుకోవాలి.

### 2. ఫ్రీ సాఫ్ట్‌వేర్, యాప్ డౌన్‌లోడ్‌లు

ఫ్రీ సాఫ్ట్‌వేర్ లేదా క్రాక్డ్ సాఫ్ట్‌వేర్ అని గూగుల్‌లో వెతకడం చాలా ప్రమాదకరం. ఇలాంటి లింక్స్ ద్వారా మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లోకి వైరస్, స్పైవేర్ లేదా రాన్సమ్‌వేర్ వంటి హానికరమైన వైరస్‌లు రావొచ్చు. ఇవి మీ పాస్‌వర్డ్‌లను హ్యాక్ చేస్తాయి. అందుకే మీకు కావాల్సిన యాప్స్ లేదా సాఫ్ట్‌వేర్‌ను కేవలం గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్ లేదా అఫీషియల్ కంపెనీల అధికారిక సైట్ల నుండి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోండి.

### 3. సొంత వైద్యం

ఒంట్లో బాగోలేనప్పుడు లేదా తలనొప్పి, కడుపునొప్పి వచ్చినప్పుడు చాలామంది గూగుల్‌లో లక్షణాలను టైప్ చేసి వెతుకుతారు. అక్కడ వచ్చే రకరకాల సమాచారం చదివి...నాకు ఏదో జబ్బు చేసింది అని లేనిపోని టెన్షన్ తెచ్చుకుంటారు. గూగుల్ అనేది డాక్టర్ కాదు, అది కేవలం ఇంటర్నెట్‌లో ఉన్న సమాచారాన్ని చూపిస్తుంది. మీకు ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు గూగుల్‌లో వెతికి భయపడేకంటే, నేరుగా ఒక మంచి డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

### 4. ఈజీగా డబ్బులు సంపాదించే చిట్కాలు

మీ డబ్బులు వెంటనే డబుల్ అవ్వాలా ?.. రోజుకు ఐదు గంటలు పనిచేస్తే చాలు వేలల్లో సంపాదన.. గ్యారెంటీ లాభాలు ఇచ్చే స్టాక్ టిప్స్ అని గూగుల్‌లో వెతికితే మీరు ఖచ్చితంగా మోసపోతారు. ఇలాంటివి మిమ్మల్ని నకిలీ క్రిప్టో కరెన్సీ స్కీమ్‌లు, పాంజీ స్కీమ్‌లు (ాశీఅఓఱ ంఎష్త్రవఎవం), ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్స్ వైపు తీసుకెళ్తాయి. వీటిని నమ్మి డబ్బులు పెడితే ఒక్క రూపాయి కూడా తిరిగి రాదు. డబ్బులు దాచుకోవాలన్నా, ఇన్వెస్ట్ చేయాలన్నా ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకులు లేదా సెబీ (ాజుదీ×) రిజిస్టర్డ్ ఆర్థిక సంస్థల సలహాలను మాత్రమే తీసుకోండి.

### 5. మీ సొంత వ్యక్తిగత సమాచారం

మీ ఫోన్ నంబర్, ఈమెయిల్ ఐడీ, ఆధార్ కార్డ్ లేదా ఇతర వ్యక్తిగత వివరాలను గూగుల్‌లో టైప్ చేసి వెతకకండి. మీ డేటా ఇంటర్నెట్‌లో ఎక్కడెక్కడ ఉందో తెలుసుకోవడం మంచిదే కానీ, అనుమానాస్పద సైట్లలో మీ సమాచారం కనిపిస్తే వాటిని క్లిక్ చేయకూడదు. దీనివల్ల హ్యాకర్లకు మీ వివరాలు సులభంగా దొరికిపోయే అవకాశం ఉంది.

ఈ రోజుల్లో ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకూ కొత్త కొత్త విధంగా పెరిగిపోతున్నాయి. ఒక చిన్న తప్పుడు క్లిక్ వల్ల మీ బ్యాంక్ అకౌంట్ ఖాళీ అయిపోవచ్చు. కాబట్టి గూగుల్‌లో ఏదైనా లింక్‌ను క్లిక్ చేసే ముందు వెబ్‌సైట్ అడ్రస్ (URL) కరెక్ట్‌గా ఉందో లేదో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోండి.

# రూపాయి పతనం, అంతర్జాతీయ ఉద్రిక్తతలతో కరుగుతున్న విదేశీ పెట్టుబడులు.. 2.87 లక్షల కోట్లు వెనక్కి!



ప్రపంచవ్యాప్తంగా దేశాల మధ్య నెలకొన్న ఘర్షణలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక వృద్ధి తగ్గుతుందనే భయాలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నిరంతరం పడిపోతుండటం వల్ల విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ నుండి వెనక్కి తగ్గుతున్నారు. ఈ నెల జూన్ మొదటి రెండు వారాల్లోనే వారు రూ.62 వేల 853 కోట్లకు పైగా విలువైన షేర్లను అమ్మేశారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (చీూఔూ) లెక్కల ప్రకారం 2026లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు (FPI\T) భారత మార్కెట్ నుండి మొత్తం రూ.2 లక్షల 87 వేల కోట్లు వెనక్కి తీసుకున్నారు. ఇది గత ఏడాది 2025లో మొత్తం తీసుకున్న రూ.1 లక్ష 66 వేల కోట్ల కంటే చాలా ఎక్కువ. ప్రతినెల పెట్టుబడుల వివరాలు చూస్తే జనవరిలో 35 వేల 962 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఫిబ్రవరిలో 22 వేల 615 కోట్లు కొత్తగా పెట్టుబడి పెట్టారు. ఇది గత 17 నెలల్లోనే చాలా ఎక్కువ. ఇక మార్చిలో రూ.1 లక్ష 17 వేల కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఇది ఒక రికార్డు స్థాయి అమ్మకం. ఏప్రిల్ లో చూస్తే రూ.60 వేల 847 కోట్ల విలువైన షేర్లను... మేలో రూ.32 వేల 963 కోట్ల షేర్లను అమ్మేశారు. ప్రస్తుతం జూన్ మొదటి 2 వారాల్లో 62 వేల 853 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు.

### పెట్టుబడులు వెనక్కి తీసుకోవడానికి కారణాలు:

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచుతాయా లేదా తగ్గిస్తాయా అనే అంచనాలు, అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల పరిణామాలు మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి.

మార్కెట్‌లో నష్టపోయే భయం ఎక్కువగా ఉన్నప్పుడు, పెట్టుబడిదారులు భారతదేశం లాంటి ఎదుగుతున్న దేశాల కంటే.. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో లేదా బంగారం లాంటి సురక్షితమైన వాటిలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు.

మిగతా దేశాల మార్కెట్లతో పోలిస్తే భారతదేశంలో షేర్ల ధరలు ఎక్కువగా ఉండటం వల్ల కూడా విదేశీయులు ఇక్కడ పెట్టుబడి పెట్టడానికి వెనుకాడుతున్నారు.

అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ బాగా పడిపోవడం మరో ముఖ్య కారణం. ఆర్‌బీఐ కరెన్సీని కాపాడటానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, 2026లో రూపాయి విలువ దాదాపు 6 శాతం, గత ఏడాది కాలంలో 10 శాతం పడిపోయింది. దీనివల్ల డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 80 నుండి దాదాపు 95కు పడిపోయింది.

### ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు

గత వారం చివరి రోజుల్లో విదేశీయుల అమ్మకాల వేగం కాస్త తగ్గింది. శుక్రవారం నాడు వారు కేవలం రూ.1,082 కోట్ల షేర్లను మాత్రమే అమ్మారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే నమ్మకంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 87 డాలర్ల కంటే కిందికి పడిపోయింది. భారతదేశం ఎక్కువగా చమురును దిగుమతి చేసుకుంటుంది కాబట్టి, ధరలు తగ్గడం మన దేశానికి పెద్ద రిలీఫ్.

డబ్బును ఆకర్షించడానికి ఆర్‌బీఐ (RBI) ఇంకా ప్రభుత్వం తీసుకున్న చర్యలు:

వాణిజ్య బ్యాంకులు సేకరించే విదేశీ డిపాజిట్ల (FCNR) భారాన్ని తగ్గించడం.

విదేశీ మారక ద్రవ్యానికి (ఫారెక్స్) సంబంధించిన సదుపాయాలను పెంచడం.

ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని సులభతరం చేయడం.

ప్రవాస భారతీయులు (NRIs), భారత సంతతి వ్యక్తులు ) దేశీయ స్టాక్ మార్కెట్లో పెట్టే పెట్టుబడి పరిమితులను పెంచడం.

స్టాక్ మార్కెట్ (ఈక్విటీ) నుండి డబ్బులు వెనక్కి తీసుకున్నప్పటికీ... విదేశీ పెట్టుబడిదారులు ప్రభుత్వ బాండ్లు, అప్పు పత్రాలలో ( జూన్ మొదటి రెండు వారాల్లో రూ.13,200 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టారు. దీనితో ఈ ఏడాది ఇప్పటివరకు బాండ్లలో పెట్టిన మొత్తం పెట్టుబడి దాదాపు రూ.28,000 కోట్లకు చేరింది.

# ఆయిల్ 90 డాలర్లున్నా ఏం పర్వాలేదు... ఆర్థిక వ్యవస్థ తట్టుకోగలదు: అవెండస్ వెల్త్ రిపోర్ట్




న్యూఢిల్లీ: క్రూడాయిల్ ధరలు 90 డాలర్ల దగ్గర మరికొన్ని నెలల పాటు ఉన్నా, భారత ఆర్థిక వ్యవస్థ తట్టుకోగలదని ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ అవెండస్ వెల్త్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. అయితే, చమురు ధరలు స్థిరంగా ఆ స్థాయిని దాటి పెరిగితే మాత్రం దేశ జీడీపీ వృద్ధి, ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించింది.

### భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లు..

హార్మూజ్ జలసంధిపై ఆధారపడటం: భారతదేశం తన ముడి చమురు దిగుమతుల్లో 47శాతం, ఎల్‌పీజీలో 61శాతం, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో 29శాతం వాటాను హార్మూజ్ జల సంధి మార్గం గుండానే పొందుతోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఈ మార్గానికి అంతరాయం కలిగితే భారత్‌కు చమురు కొరత ఏర్పడుతుంది.

కరెంట్ అకౌంట్ లోటు: చమురు ధరలు ప్రతి 10 డాలర్లు పెరిగినప్పుడల్లా, భారతదేశ కరెంట్ అకౌంట్ లోటు దాదాపు 18 బిలియన్ డాలర్లు (రూ. 1.73 లక్షల కోట్లు) పెరుగుతుంది. ఇది దేశ జీడీపీలో 0.41 శాతానికి సమానం.

జీడీపీ వృద్ధిపై ప్రభావం: బ్రెంట్ క్రూడ్ ధర ప్రతి 10 డాలర్లు పెరిగితే, అది భారత జీడీపీ వృద్ధి రేటును 30 నుంచి 35 బేసిస్ పాయింట్ల (0.30శాతం --- 0.35శాతం) మేర దెబ్బతీస్తుంది. చమురు ధరలు ఎక్కువ కాలం పాటు గరిష్ట స్థాయిల్లో కొనసాగితే, రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ నిర్దేశించిన పరిమితిని దాటిపోయే ప్రమాదం ఉంది.

ప్లస్ పాయింట్స్..

అవెండస్ రిపోర్ట్ ప్రకారం, ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ స్ట్రాంగ్‌గా ఉంది. దేశ బ్యాంకింగ్ సెక్టార్‌లో రూ. 5.1 లక్షల కోట్ల లిక్విడిటీ (మిగులు నిధులు) అందుబాటులో ఉండటం, 11 నెలల దిగుమతులకు సరిపడా ఫారెక్స్ ఉండటం కలిసొస్తుంది. కార్పొరేట్ కంపెనీల బ్యాలెన్స్ షీట్లు కూడా బలంగా ఉన్నాయి.

# మైగ్రేన్ తలనొప్పి.. సాధారణ తలనొప్పికి తేడా..




తరచుగా వచ్చే తలనొప్పులు సాధారణమని చాలా మంది భావిస్తుంటారు. అందుకే నొప్పి నివారణ మందులు తీసుకుని కొంత విశ్రాంతి తీసుకుని సరిపెట్టుకుంటారు. కానీ తలనొప్పి పదే పదే వచ్చినప్పుడు, ఇది తీవ్రంగా ఉన్నప్పుడు, రోజువారీ పనులు చేయలేనప్పుడు ఈ నొప్పిని తేలికగా తీసుకోవడం. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సమయంలో తలనొప్పి అనుభవం ఉంటుంది. ఇది ఒక సాధారణ సమస్య. ఇలా తరచుగా వచ్చే తలనొప్పులు సాధారణమని చాలా మంది భావిస్తుంటారు. అందుకే నొప్పి నివారణ మందులు తీసుకుని కొంత విశ్రాంతి తీసుకుని సరిపెట్టుకుంటారు. కానీ తలనొప్పి పదే పదే వచ్చినప్పుడు, ఇది తీవ్రంగా ఉన్నప్పుడు, రోజువారీ పనులు చేయలేనప్పుడు ఈ నొప్పిని తేలికగా తీసుకోవడం సరైనది కాదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఈ రకమైన నొప్పి కూడా మైగ్రేన్ కావచ్చు. లేడీ హార్డింగ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.హెచ్. ఘోటేకర్ మాట్లాడుతూ.. మైగ్రేన్, సాధారణ తలనొప్పుల మధ్య చాలా తేడా ఉంది. సాధారణ తలనొప్పులు సాధారణంగా తేలికపాటివి. నుదిటిపై ఒత్తిడి లాగా ఉంటాయి. అలసట, ఒత్తిడి, నిద్ర లేకపోవడం, ఎక్కువసేపు స్క్రీన్ సమయం వల్ల సాధారణ తలనొప్పి వస్తుంది. అదే మైగ్రేన్ నొప్పి అయితే తీవ్రంగా ఉంటుంది. తలకి ఒక వైపున ఇది వస్తుంది. మైగ్రేన్ తలనొప్పులు వాంతులు, వికారం కూడా కలిగిస్తాయి. అంతేకాకుండా ఈ నొప్పి చాలా రోజులపాటు ఉంటుంది. కానీ సాధారణ తలనొప్పులు విశ్రాంతి లేదా మందులతో ఉపశమనం పొందవచ్చు. కానీ మైగ్రేన్‌లకు ప్రత్యేక చికిత్స, జాగ్రత్తలు అవసరం. అందుకే రెండింటి మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా మైగ్రేన్‌లను నివారించవచ్చు. ప్రతిరోజూ తగినంత నిద్రపోవాలి. ప్రకాశవంతమైన కాంతికి గురికావడం, పెద్ద శబ్దం, మొబైల్ లేదా టీవీని ఎక్కువగా ఉపయోగించడం తగ్గించాలి. అధిక ఒత్తిడి మైగ్రేన్‌లను పెంచుతుంది. కాబట్టి యోగా, ధ్యానం, లోతైన శ్వాస తీసుకోవడం వంటివి అలవాటు చేసుకోవాలి. వీటన్నింటితో పాటు ఎక్కువసేపు ఆకలితో ఉండకూడదు. సమతుల్య ఆహారం తీసుకోవాలి. కెఫిన్, వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం తగ్గించాలి. అవసరమైతే డాక్టర్‌ని సంప్రదించి సూచించిన విధంగా మందులు తీసుకోవాలి. సాధారణ తలనొప్పిని నివారించడానికి రోజువారీ అలవాట్లపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. అలాగే డీహైడ్రేషన్ తలనొప్పికి దారితీస్తుంది. అందుకే పుష్కలంగా నీళ్లు తాగాలి. ఎక్కువసేపు మొబైల్, కంప్యూటర్‌ను చూడటం మానుకోవాలి. కళ్ళకు క్రమం తప్పకుండా విశ్రాంతి ఇవ్వాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. తేలికపాటి వ్యాయామాలు చేయాలి. సరైన భంగిమలో కూర్చోవాలి. మెడ, భుజాలపై ఎక్కువ ఒత్తిడి పెట్టకుండా ఉండాలి. సమయానికి తినడం, తగినంత నిద్రపోవడం వల్ల తలనొప్పిని నివారించవచ్చు. తలనొప్పి తరచుగా వస్తుంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# మిల్కీ బ్యూటీ ఫిట్‌నెస్ సీక్రెట్స్..!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు తన గ్లామర్ తో మాయ చేస్తున్న స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా.. తన శరీరాన్ని ఎంత జాగ్రత్తగా కాపాడుకుంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇంటర్నెట్‌లో రోజూ వచ్చే కొత్త కొత్త డైట్ ప్లాన్లు, వర్కవుట్ ట్రెండ్స్ చూసి చాలామంది మోసపోతుంటారు. కానీ ఈ మిల్కీ బ్యూటీ మాత్రం తన ట్రైనర్ చెప్పే సైంటిఫిక్ పద్ధతులనే పాటిస్తుంది. తాజాగా ఆమె ఫిట్‌నెస్ గురు సిద్ధార్థ్ సింగ్.. త్వరగా బరువు తగ్గాలని చూసే వారికి కొన్ని షాకింగ్ నిజాలు చెప్పారు. త్వరగా బరువు తగ్గాలని చాలామంది కార్బోహైడ్రేట్లను (పిండి పదార్థాలు) పూర్తిగా మానేస్తుంటారు. దీనిపై సిద్ధార్థ్ హెచ్చరిస్తూ.. "కార్బ్స్ మానేస్తే బరువు వేగంగా తగ్గుతారు కానీ, మీ శరీరంలోని హార్మోన్లు దెబ్బతింటాయి. విపరీతమైన ఆకలి మిమ్మల్ని వేధిస్తుంది. దీనికి బదులుగా క్యాలరీ డెఫిసిట్ పాటించండి. తగినంత ప్రోటీన్ తీసుకుంటూనే, కార్బ్స్ ను కూడా ఆస్వాదించండి" అని సూచించారు. మార్కెట్లో దొరికే డిటాక్స్ టీలు, క్లెన్సింగ్ ప్రొడక్ట్స్ అన్నీ మోసపూరితమైనవని సిద్ధార్థ్ కుండబద్దలు కొట్టారు. "ఏ టీ లేదా సప్లిమెంట్ మీ శరీరాన్ని డిటాక్స్ చేయలేదు. మన శరీరంలోనే సహజమైన డిటాక్స్ వ్యవస్థ ఉంటుంది. దానికి మద్దతుగా ఫైబర్ ఉన్న ఆహారం, ప్రోటీన్ తీసుకోవాలి. రోజుకు తగినన్ని అడుగులు నడవాలి. మేజిక్ పిల్స్ కోసం వెతకడం మానేసి బేసిక్స్ మీద దృష్టి పెట్టండి" అని ఆయన చెప్పుకొచ్చారు. బిజీ లైఫ్ వల్ల చాలామంది నిద్రను నిర్లక్ష్యం చేస్తారు. కానీ నిద్ర సరిగ్గా లేకపోతే శరీరంలో కొవ్వు పెరుగుతుందని సిద్ధార్థ్ హెచ్చరించారు. "నిద్ర తక్కువైతే ఆకలి పెరుగుతుంది, శరీరం రికవరీ అవ్వడం కష్టమవుతుంది. ఇది చివరికి మీరు ఎక్కువ కొవ్వును స్టోర్ చేసుకునేలా చేస్తుంది. ఫిట్‌నెస్ మీద శ్రద్ధ ఉన్నవారు రోజుకు 7-8 గంటల గాఢ నిద్రను అస్సలు వదులుకోకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. మిల్కీ బ్యూటీ తమన్నా లాంటి బాడీ కావాలంటే షార్ట్ కట్స్ వెతకడం మానేయాలి. సిద్ధార్థ్ సింగ్ చెప్పినట్లుగా సహజమైన పద్ధతుల్లో, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలి. అనవసరమైన సప్లిమెంట్ల జోలికి వెళ్లకుండా, సరైన ఆహారం.. సరైన నిద్రతో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## వాము ఆకు రోగాలను తరిమికొట్టే బ్రహ్మాస్త్రం



వాము ఆకు అపారమైన ఔషధ గుణాలున్న సుగంధ మొక్క.. వాము ఆకులు జీర్ణశక్తిని మెరుగుపరచి, ఎసిడిటీని నివారిస్తాయి.. విటమిన్ ఎ, సి, సెలీనియం, జింక్ వంటి పోషకాలతో సమృద్ధిగా ఉండే వాము ఆకులు.. జీర్ణ సమస్యలు, నెలసరి నొప్పి, బరువు తగ్గడం, దగ్గు వంటి అనేక అనారోగ్యాలకు ఉపశమనం అందిస్తాయి. ప్రకృతి ఎన్నో సహజసిద్ధమైన, వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఔషధ మొక్కలను ప్రసాదించింది. వీటితో పలు అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు.. అలాంటి ఔషధ మొక్కలలో వాము మొక్క ఒకటి.. వాము ఆకులలో ఎన్నో పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి. వాము ఆకులోని యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేయడంతోపాటు.. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను నియంత్రిస్తాయి.. అందుకే దీనిని పవర్‌ఫుల్ హెర్బల్ ప్లాంట్ అంటారు. అయితే.. వాము ఆకులను పలు ప్రాంతాలలో పలు విధాలుగా పిలుస్తారు. స్థానికంగా "దగ్గాకు" లేదా "బజ్జీ ఆకు" అని కూడా పిలుస్తారు.. సంస్కృతంలో దీనిని కర్పూరవల్లి అని వ్యవహరిస్తారు. ఈ మొక్క అనేక ఔషధ, సుగంధ విలువలను కలిగి ఉంది. ఇది జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. ఎసిడిటీ సమస్యలను నివారిస్తుంది.. గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వాము ఆకులో విటమిన్ ఎ, సి, సెలీనియం, జింక్ వంటి కీలకమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీర జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. వాము ఆకులను సంప్రదాయకంగా కడుపు నొప్పి, అజీర్ణం, నెలసరి సమస్యలు, అతిసారం, బరువు తగ్గడం, పంటి నొప్పి, చనుబాలు పట్టడం, జలుబు వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలకు ఇంటి చిట్కాగా ఉపయోగిస్తారు. ఈ ఆకులు పొత్తికడుపు కండరాలను సడలించి, అపానవాయువు, మలబద్ధకం వంటి లక్షణాలను నివారిస్తాయి. వాము ఆకు కేవలం ఔషధ గుణాలను మాత్రమే కాకుండా, ఆహార పదార్థాలకు రుచిని అందించే సుగంధ మూలికగా కూడా ఉపయోగపడుతుంది. దీనిని బజ్జీలుగా, స్నాక్స్‌గా తీసుకోవచ్చు. సలాడ్లు, సూప్‌లలో చేర్చడం లేదా నేరుగా ఆకులను తినడం ద్వారా కూడా దీని ప్రయోజనాలను పొందవచ్చు. వాము ఆకు డికాక్షన్ లేదా హెర్బల్ టీ రూపంలో కూడా తీసుకోవచ్చు.. ఉదయాన్నే తాగితే మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. వాము ఆకు మొక్కలు సాధారణంగా రెండు రకాలుగా లభిస్తాయి: ఒకటి పెద్ద, ఆకుపచ్చని, మందపాటి ఆకులతో కూడిన రకం, మరొకటి అలంకరణ కోసం పెంచే వెరిగేటెడ్ రకం. ఈ రెండు రకాలూ ఔషధ ప్రయోజనాలకు ఉపయోగపడతాయి. వాము ఆకు వంటి సుగంధ మూలికలు దోమలను నిరోధించే (మస్కిటో రెపల్లెంట్) గుణాలను కూడా కలిగి ఉంటాయి. వీటి సువాసన దోమలను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇటువంటి ఔషధ మొక్కలను పెంచి, వాటి ప్రయోజనాలను అవగాహన చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని సహజ సిద్ధంగా కాపాడుకోవచ్చు. ఈ వాము మొక్కలను కిచెన్ గార్డెన్లలో సులభంగా పెంచుకోవచ్చు. ఒక్కసారి మొక్క నాటితే చాలు.. అవి ఏపుగా పెరుగుతుంది..

## కాకరకాయ... ఆరోగ్యానికి అద్భుత వరమా?



కాకరకాయలో విటమిన్ సి, ఎ, బి, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉండటంతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కాలేయంలోని కొవ్వును తగ్గించి, రక్తంలో చక్కెర నియంత్రణ, కొలెస్ట్రాల్ తగ్గింపు, రోగనిరోధక శక్తి పెంపుకు సహాయపడుతుంది. పాలీపెప్టైడ్-పీ ఇన్సులిన్‌లా పనిచేసి చక్కెరను తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడి బరువు తగ్గడంలో కూడా దోహదపడుతుందని సూచిస్తున్నారు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది మరియు పరాన్నజీవుల నుండి రక్షిస్తుంది. ఇది గుమ్మడికాయ మరియు దోసకాయ వంటి కూరగాయలను పోల్చినప్పుడు, ఇది ఒక పండు. పొట్లకాయను ప్రధానంగా కరేబియన్, ఆఫ్రికా మరియు ఆసియాలో పండిస్తారు. చేదు ఉన్నప్పటికీ, చేదు పోషకాలు మరియు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంది. పొట్లకాయ తినడం వల్ల కలిగే మొదటి ఏడు ప్రయోజనాలు మరియు అది మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుంది. బిట్టర్ మెలోన్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి కానీ ఫైబర్, అవసరమైన ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది కలిగి ఉంటుంది:



# మంచి జీవనశైలితో సంతాన భాగ్యం

గర్భధారణ కోసం చాలాకాలంగా ప్రయత్నిస్తున్నారా? ఫలితం కనిపించటం లేదా? అయితే జీవనశైలి ఎలా ఉందో చూసుకోవటం మంచిది. సంతానం కలగకపోవటం ఏదో ఒక్క సమస్యతో ముడిపడింది కాదు మరి.

సంతానం కలగటంలో దీర్ఘకాలంగా నిద్రలేమి, తీవ్రమైన మానసిక ఒత్తిడి, మరీ ఎక్కువగా మొబైల్ ఫోన్లు.. ల్యాప్‌టాప్‌లను చూడటం, వేళకు ఆహారం తినకపోవటం, పొగ తాగటం, మద్యం అలవాటు, దంపతుల మధ్య ఆత్మీయత తగ్గటం వంటి రకరకాల అంశాలు ప్రభావం చూపుతాయి.

ఆరోగ్యవంతమైన అండం, వీర్య కణాల తయారీలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. నేటి ఉరుకుల పరుగుల జీవితాల్లో కాల్స్, మీటింగ్స్ హాజరు కావటం, ప్రయాణాలు చేయటం, లక్ష్యాలను చేరుకోవటం వంటివి సమయానికి భోజనం చేయకుండా చేస్తున్నాయి. పిజ్జాలు, బర్గర్లు, సమోసాల వంటివి తిని అప్పటికి ఆకలిని చల్లార్చుకోవటమూ చూస్తుంటాం.

మరోవైపు మానసిక ఒత్తిడి చిత్తు చేస్తుంటుంది. చాలామంది దంపతులు శారీరకంగా దగ్గరగా ఉన్నా ఆలోచనలన్నీ ఉద్యోగ వ్యవహారాల చుట్టే తిరుగుతుంటాయి. మెయిల్స్ చెక్ చేసుకోవటం, లక్ష్యాల గురించి చింతించటం ద్వారా ఆఫీసు ఒత్తిడిని పడక గది వద్దకు తీసుకొస్తుంటారు.

కంటి నిండా నిద్ర పోవటం, హార్మోన్ల సమతుల్యత, అండం విడుదల కావటం, వీర్యం ఉత్పత్తి వంటి శారీరక క్రియలు లయ బద్ధంగా సాగుతుంటాయి. శరీరం, మనసు ఎప్పుడూ అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేలా, ఆందోళనతో నిండిపోతే మొత్తంగా లైంగిక ఆరోగ్యమే దెబ్బతింటుంది.

ఇప్పుడు మద్యం తాగటం మామూలు విషయంగా మారింది. ఇది ఒత్తిడిని తగ్గించటం మాటేమో గానీ సంతానం కోసం ప్రయత్నించేవారికి చేటే చేస్తుంది.

ఫిట్‌నెస్ కోసం దగ్గరి దారులుగా భావించే క్రాష్ డైట్స్, కొవ్వు కరిగించే, టెస్టోస్టిరాన్‌ను పెంచే మందులు, నియంత్రణలో లేని జిమ్ సాధనాలు, సామర్థ్యానికి మించి చేసే వ్యాయామాలూ తక్కువేమీ కాదు. ఇవి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. వీర్యం ఉత్పత్తిని అస్తవ్యస్తం చేస్తాయి. ఇలాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని చూస్తే జీవనశైలిని సరిదిద్దుకోవటం చాలా ముఖ్యమనే సంగతి ఇట్టే అర్థమవుతుంది. సరైన పోషకాహారం తినటం, వేళకు భోజనం చేయటం, రాత్రిపూట కంటి నిండా నిద్రించటం మంచిది. వ్యాయామం, యోగా, ధ్యానం, ప్రాణాయామం, శ్రావ్యమైన సంగీతాన్ని వినటం వంటి వాటితో మానసిక ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి.

సంతానం కోసం ప్రయత్నించటానికి ముందే డాక్టర్‌ను సంప్రదించటమూ కీలకమే. థైరాయిడ్, గ్లూకోజు, హిమోగ్లోబిన్, విటమిన్ మోతాదులు.. నెలసరి తీరు, వీర్యం ఆరోగ్యం వంటి వాటిని పరిశీలించి తగు సలహా ఇస్తారు.

